www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

ఆదివారం 13, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 సంచిక : 171 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్









# జమిలి మేలు

- ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు
- గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి
- కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
- రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి
- తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య

జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు.

2లో

# ఇది మార్పు ప్రజలకు చేయూత



వివరాలు 2లో..

**మారిన ప్రజల జీవన శైలి**

**సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్**

తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు.

# వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

- సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో నష్టం
- పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు
- రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

వార్త 2లో



# రామయ్య మృతికి మోడీ దిగ్భ్రాంతి

సంతాపం తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. లక్షలాది మొక్కలు నాటడానికి, వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

# అలరించిన శోభాయాత్ర

- అంబరాన్నంటిన హనుమాన్ జయంతి వేడుకలు
- గౌలిగూడ నుంచి తాడ్బండ్ వరకు యాత్ర
- ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్
- తాడ్‌బండ్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా

వార్త 2లో



గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు

- పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కేటీఆర్



2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు.

వార్త 6లో

# గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలు

బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డికి పరువు నష్టం నోటీసులు

6లో

# నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తుకు సిద్ధం

నోటీసులు ఇచ్చిన ఇడి




వార్త 2లో

# ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

- కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం
- విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

వార్త 4లో

:ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టులో కొట్టాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు.



# వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

## సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో నష్టం

## పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు

## రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్దిపేట







నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు. కేసీఆర్ హయాంలో అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నంబర్లలో అద్దెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. రూ.9 వేల కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే రూ.4 వేల కోట్లు- మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా రూ.5 వేల కోట్లు- పంటపెట్టు-బడి సాయానికి కోతపెట్టారు. వానకాలం రూ.9 వేల కోట్లు-, ఈ యాసంగి రూ.5 వేల కోట్లు-.. మొత్తం రూ.14 వేల కోట్లు- ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. పంట బీమాకు సంబంధించి బడ్జెట్‌లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి రూ.6 వేలు ఉంటే కేసీఆర్ రూ.10వేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. వాటికి ఇప్పటివరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు- అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు- గుర్తించాం. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదు. వెంటనే చనిపోయిన రైతు కుటు-ంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి. కేసీఆర్ ప్రభుత్వంలో అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటు-లో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు- రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



# ఇది మార్పు ప్రజలకు చేయూత

## మారిన ప్రజల జీవన శైలి

## సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీ-÷-వట్ చివర్లో, 'ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!' అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని - అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

# జమిలి మేలు

## ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు

## గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి

## కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత

## రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి

## తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య

**తిరుపతి, అక్షిత ప్రతినిధి :**





జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలిసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయ మనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్య నాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు. గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్యలపై చర్చల కంటే నేతల బూతులు ఎక్కువయ్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని వెంకయ్య నాయుడు సూచించారు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం... చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమయం ఆదా, ఖర్చు ఆదా అవుతుందన్నారు.. ఎన్నికల ఖర్చు వేలకోట్లుకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయలేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్‌కి ఇప్పుడున్న పార్టీలు ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తోందని గుర్తించాలని అన్నారు.

# అలరించిన శోభాయాత్ర

## హనమత్ జయంతి సందర్భంగా ర్యాలీ

## గౌలిగూడ నుంచి తాడ్బండ్ వరకు యాత్ర

## ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్

## తాడ్‌బండ్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు.కాగా.. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్‌రైజర్స్.. ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే. ఇక పంజాబ్ కింగ్స్ విషయానికొస్తే... గత మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలోనే ప్రీతి జింటా తాడ్‌బండ్ హనుమంతుడి ఆలయాన్ని సందర్శించడం, ఆంజనేయుడి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మరింది.

# నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తుకు సిద్ధం

## నోటీసులు ఇచ్చిన ఇడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు క్రమంలో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసినట్లు 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' ప్రకటించింది. గతంలోనే ఈ కేసులో సోనియా తదితరులను ఇడి విచారించింది. ఇప్పుడు ఆస్తుల జప్తుకు సిద్ధం అయ్యింది. దిల్లీ, ముంబయి, లక్నోల్లోని ఆస్తులపై ఈమేరకు నోటీసులను అతికించినట్లు ఇడి ఓ ప్రకటనలో తెలిపింది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని అందులో పేర్కొంది. పీఎంఎల్‌ఏ చట్టం కింద ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న 'యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్' దానికి యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో 'యంగ్ ఇండియన్'లో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2023 నవంబరులో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ- షేర్ల రూపంలో ఉన్న 'యంగ్ ఇండియన్'కు చెందిన రూ.90.21 కోట్లు జప్తు చేసింది. ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌లను ఈడీ ఇప్పటికే విచారించింది. వారి స్టేట్‌మెంట్లనూ రికార్డు చేసింది. తాజాగా సంబంధిత స్థిరాస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసింది.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని కించపరిస్తే సహించేది లేదు ::కాంగ్రెస్ పార్టీ...






### రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్రలు ప్రతి ఒక్కరూ జయప్రదం చేయండి....

### జై బాపు జై భీమ్ జై సంవిధాన్...

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా శనివారం రోజున జనగామ, బచ్చన్నపేట మండలంలో... వడ్లకొండ ఎర్రగోల్లపాడు, వై తండ... బచ్చన్నపేట మండలంలోని రామచంద్రపురం, ఇటికాలపల్లి, నక్క వాని గూడెం, నారాయణపురం... గ్రామాలలో సన్నాహ సమావేశం, పాదయాత్రలు నిర్వహించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పుకొడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా జనగామ జిల్లా డిసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొని పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షతన , జనగామ మండల కో ఆర్డినేటర్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ గంగం నర్సింహ రెడ్డి... బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించగా మండల ఇన్చార్జిగా ఆగం రెడ్డి హాజరు కాగా... వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ గార్లు పాల్గొని కార్యక్రమాని ఉద్దేశించి పలు అంశాలపై మాట్లాడిన్నారు.. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ సెల్ నాయకులు డాక్టర్ రాజమౌళి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, జనగాం మండలబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజ్, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, కొడవటూరు సిద్ధల గుట్ట చైర్మన్ అముదాల మల్లారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి, సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, అల్వాల ఎల్లయ్య, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఎద్దు హరీష్, జిల్లా సందీప్, సిద్దలగుట్ట డైరెక్టర్ నేరెళ్ల రాజయ్య గౌడ్, నర్మెట చంద్రమౌళి గౌడ్, నర్మెట అంజి గౌడ్, బోడ పట్ల ఐలయ్య, కామెడీ అమృత రెడ్డి, నర్సిరెడ్డి, బొట్టు కిష్టయ్య, కోడూరు మాత్మ చారి, దాచేపల్లి నరసింహారావు, కూరాకుల రవి, పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్దిదారుల ఇంట్లో భోజనం చేసిన మంత్రి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

శనివారం వరంగల్ నగరం బల్దియా పరిధిలోని 12 డివిజన్ దేశాయిపేట లో శనివారంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుడు పూర్ణచందర్ ఇంట్లో భోజన కార్యక్రమంలో పాల్గొని సహా పంక్తి భోజనం చేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే పాల్గొన్నారు.

# పోలీసుల పరిశీలనలో బిఆర్ఎస్ సభ అనుమతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సంబంధించి నెల 27వ తేదిన ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న సభ నిర్వహణకు అనుమతి కోరుతూ సభా నిర్వహకులు గత నెల మార్చ్28 తేదిన వరంగల్ కమిషనరేట్ పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. అదే రోజు భద్రత ఏర్పాట్లతో పాటు, ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు, సభకు ఎంతమంది హాజరవుతారు, ఏఏ ప్రాంతాలను నుండి తరలి వస్తారు, ఎన్ని వాహనాలు వస్తాయి, వాహన పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు, సభ జరిగే ప్రాంతం విస్తీర్ణంకు సంబంధించిన వివరాలను సమర్పించాల్సిందిగా నిర్దిష్టమైన ఫార్మాట్‌ను పోలీస్ అధికారులు బిఆర్ఎస్ నాయకులకు అందజేయడం జరిగింది. కాని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వరంగల్ పోలీస్ శాఖ అడిగిన సమచారాన్ని ఇవ్వకుండా, వరంగల్ సభకు అనుమతి ఇవాల్సిందిగా కోరుతూ బిఆర్ఎస్ నాయకత్వం ఈ నెల 9వ తేదిన హైకోర్టులో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అ తర్వాత వరంగల్ పోలీస్ శాఖ కోరిన సమాచారాన్ని బిఆర్ఎస్ నాయకులు ఈ నెల 10వ తేది అర్ధరాత్రి 12 గంటలకు ( తెల్లవారితే 11వ తారీకు) వరంగల్ కమిషనరేట్ పోలీసులకు అందజేయడం జరిగింది. కావున బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ అనుమతి కొరకు చేసుకున్న దరఖాస్తు ప్రస్తుతం పరిశీలనలో వుందని వరంగల్ పోలీసులు తెలిపారు.

# వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో ముస్లింల నిరసన



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

దేశంలో ముస్లిం మైనారిటీ ప్రజల హక్కులను కాలరాసే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటులో రాజ్యసభలో ఏకపక్షంగా ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా, శనివారం చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ చౌరస్తా సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై ముస్లిం సోదరులతో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని ముస్లిం మైనారిటీల ప్రజలను వారి హక్కులను కాలరాస్తూ భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కు, జాతి, మతం, కులం, లింగ బేధాలు లేకుండా చూడవలసిన ప్రభుత్వాలే మైనారిటీ ప్రజలను వారి ఆస్తులను టార్గెట్ చేసి ఉద్దేశపూర్వకంగా సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా దేశంలోని పార్లమెంటులో ఏకపక్ష ధోరణితో వక్ఫ్ బోర్డు బిల్లును ఆమోదించడం చాలా అన్యాయమని అన్నారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం, సెక్యులరిజం, సోషలిస్టు, లౌకిక వ్యవస్థకు విఘాతం అని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లులో హక్కులపై అజమాయిషిని ముస్లిమేతర సభ్యులకు అవకాశం ఇవ్వటం అంటే పూర్తిగా మత స్వేచ్ఛను కాలరాయటం తప్ప మరొకటి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ మతస్తులందరూ అన్నదమ్ముల్లా కలిసి ఉన్న వారిని విడగొట్టి మతాల మధ్య, ప్రాంతాల మధ్య, బాషల మధ్య చిచ్చుపెట్టి విభజించు పాలించు రాజకీయాలు చేస్తూ దేశాన్ని నివురు గప్పిన నిప్పులాగా తయారు చేశారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వక్ఫు బోర్డ్ బిల్లును ఉప సంహరించక పోతే భవిష్యత్తులో బిజెపిని తరిమికొట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎంఏ ముఖీమ్, కార్యదర్శి ఎండి ఆదిల్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి,గూడెపు సుదర్శన్, గోమవరపు నర్సయ్య, రాసూరి శ్రీనివాస్, మౌలానా, నవాజ్, ఎండీ.ఖాజా, నజీమ్, సబీర్, ఇమామ్, షాహీద్, సలీం, ఫహీం, హాజీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ అనేది అబద్ధం

### - ప్రస్తుతం మొబైల్ ఫోన్ అనేది నిత్యావసరమైనది, .కె.నరసింహ ఐపీఎస్, ఎస్పి



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 22 లక్షల రూపాయల విలువ గల 111 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారి చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగింది. అధనపు ఎస్పీ నాగేశ్వరావు గారితో కలిసి బాధితులకు మొబైల్స్ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సీఈ ఐ ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి ఈ ఐ ఆర్, పోర్టల్ ( %ట్ట్రిజూం://షుషు.ఎవఅతీ.స్త్రశీఙ.ఱఅ% ) నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2024, 2025 రెండు సంవత్సరాల కాలంలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 2238 ఫోన్లు పోయినట్లు పిర్యాధులు వచ్చాయి వీటిల్లో జిల్లా పోలీసు 1362 ఫోన్లను గుర్తించి సబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందించడం జరిగిందని, జిల్లాలో ఫోన్ల 61 % తో రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు. పోలీసు శాఖ కృత నిచ్చాయంతో పని చేసి ఈరోజు పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించ్దమ్ జరిగినది అన్నారు. ప్రజలు అత్యాసకు పోయి సైబర్ మోసాల బారిన పడోద్దు తక్కువ వడ్డీకి లోన్స్ ఉన్నాయి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు, బహుమతులు వచ్చాయి అంటే నమ్మి అపరిచితులకు డబ్బులు పంపవద్దు, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు, మీ పిల్లలు డ్రగ్స్, అమ్మాయిల రవాణా లాంటి కేసుల్లో చిక్కుకున్నారు డిజిటల్ అరెస్ట్ చేస్తాం అని సిబిఐ, సి ఐ డి లాంటి దర్యాప్తు సంస్థల పేర్లు చెప్పి డబ్బులు కడితే కేసు నుండి తప్పిస్తాము అంటారు ఇది నమ్మవద్దు డిజిటల్ అరెస్ట్ అబద్ధం అన్నారు. పోలీసు మీకోసం ఉన్నారు, ప్రజా భద్రతలో అనుక్షణం కృషి చేస్తున్నాము, మీ ప్రాంతాల్లో జరుగుతున్న అశాంఘిక చర్యలు, అక్రమ రవాణా పై పోలీసుకు సమాచారం ఇవ్వాలి, సమాజంలో జరుగుతున్న అసాంఘిక చర్యలు, అక్రమాలు, అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రశ్నించే ప్రతిఒక్కరు యూనిఫాం లేని పోలీసు, వీటిపై మాకు సమాచారం ఇవ్వండి మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం అన్నారు, ప్రజలు పోలీసులకు మిత్రులుగా ఉంటూ నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలి అన్నారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ , పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగబుషణ రావు, ఐ టి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, మొబైల్ పోగొట్టుకున్న వారు పాల్గొన్నారు.

# పార్ట్ టైం అధ్యాపకుల చలో సెక్రటేరియట్ ను విజయవంతం చేయాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న 900మంది పార్ట్ టైం అధ్యాపకులు ఏప్రిల్ 17న చలో సెక్రటేరియట్ అనే కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వివిధ యూనివర్సిటీల లో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రత్యక్ష రిక్రూట్మెంట్ ఉద్యోగాలలో పార్ట్ టైం అధ్యాపకులను అంతర్గత అభ్యర్థులుగా గుర్తించి ఉద్యోగాలలో వెయిటేజ్ ఇవ్వాలన్నారు. పార్ట్ టైం అధ్యాపకులకు జాబ్ సెక్యూరిటీ ఇచ్చిన తర్వాత నే రిక్రూట్మెంట్ చేయాలన్నారు. అర్హత కలిగిన పార్ట్ టైం అధ్యాపకులకు కాంట్రాక్ట్ అధ్యాపకులుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 21 లోని మార్గదర్శకాలలో కొన్ని మార్పులు చేయాలని కోరారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అర్హత పీజీ కాబట్టి పీజీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డిగ్రీకి ఇచ్చిన 8 మార్కులను తీసివేసి పీహెచ్డీకి కలిపి మొత్తం 30 మార్కులను యూజీసీ మార్గదర్శకాల మేరకు పీహెచ్డీ కే ఇవ్వాలని కోరారు. జెఆర్ఎఫ్,యు జి సి నెట్, స్లేట్, సెట్ మరియు ఎంఫిల్ డిగ్రీ ల కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జీవో నంబర్ 21 లో పేర్కొన్న విధంగా ఏ, బి సెక్షన్ ల లో వచ్చిన మార్కులను కలిపి 1: 30 నిష్పత్తి రేషియోలో నూతన రిక్రూట్మెంట్ లో పార్ట్ టైం అధ్యాపకులకు ఇంటర్వ్యూలో అర్హత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో డాక్టర్ రమేష్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ సంజీవ్ డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ రాజు డాక్టర్ మాధవి డాక్టర్ ప్రభాకర్ లు పాల్గొన్నారు

# పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటాలి


### -రాష్ట్ర వ్యవసాయ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### -వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటి సంరక్షించాలని ఇదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం గ్రామంలో స్వర్గస్తులైన పద్మశ్రీ వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వనజీవి రామయ్య ప్రకృతి ప్రేమికుడిగా దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించారని ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించిందని జీవితంలో చివరి క్షణం వరకు మొక్కలు నాటారని మంత్రి తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య వృక్షో రక్షతి రక్షితః అంటూ జీవితాంతం మొక్కల పెంపకంతో గడిపారని మొక్కలు



పెంచితే మానవ సమాజానికి మంచిదని పచ్చదనం ఉంటేనే మనుషులు బతుకుతారు అనీ నమ్మే రామయ్య చదువు లేకపోయినా చిన్న కుటుంబం ఐనా మొక్కలు పెంచడం కోసం జీవితాన్ని అర్పించారని మంత్రి తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ వనజీవి రామయ్యకు ఏది అవసరమైతే ఆ సహాయం అందించడం జరిగిందని అన్నారు. సామాన్యులు మంచి పని సంకల్పం చేసుకొని చేస్తే ఏ స్థాయికి వెళ్తారో చెప్పేందుకు వనజీవి రామయ్య ఉదాహరణ అని అన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా ఆయన గుర్తుగా తలా ఒక మొక్క నాటి సంరక్షించాలన అప్పుడు రామయ్య ఆత్మ శాంతిస్తుందని మంత్రి పేర్కొన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తి మనమందరం కొనసాగించాలని ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు ఐనా ప్రతి ఒక్కరూ పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్ ప్రజాప్రతినిధులు ఖమ్మం నగర కార్పొరేటర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# 'హైడ్రో'తో ఆదివాసీ హక్కుల ఉల్లంఘన

## సంపాదకీయం...

**రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా 7,400 మెగావాట్ల సామర్థ్యంతో పంప్ట్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఉత్తరాంధ్ర 'ఏజెన్సీ' ప్రాంతాలలో-రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్లగొట్టేందుకు ప్రయత్నించడం దారుణం.**

### హైడ్రో పవర్ ప్రాజెక్టు సామర్థ్యం-కేటాయింపు

పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు మండలంలో కురుకుట్టి పి.ఎస్.పి (1,200 మెగావాట్లు), పాచిపెంట మండలంలో కర్రివలస పి.ఎస్.పి (1,000 మెగావాట్లు) ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి మండలంలోని పెదకోట పి.ఎస్.పి 2024 ఆగస్టులో దాని సామర్థ్యాన్ని 1,500 మెగావాట్లు నుండి 1,800 మెగావాట్లకి పెంచింది. నవయుగ కంపెనీకి గుజ్జిలి పి.ఎస్.పి (1,500 మెగావాట్లు), చిట్టంపాడు పి.ఎస్.పి (800 మెగావాట్లు) కేటాయించారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు చింతపల్లి, కొయ్యూరు మండలాల్లోని యర్రవరం పి.ఎస్.పి (1,200 మెగావాట్లు) కేటాయించారు.

### హైడ్రో పవర్ ప్రాజెక్టుపై గోప్యత ఎందుకు?

1/70 చట్టాన్ని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వర్తించే వివిధ రాజ్యాంగ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తూ ఈ ప్రాజెక్టులకు అనుమతించిన తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పెసా), అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఏ) ఉన్నాయి. ముఖ్యంగా పెసా లోని సెక్షన్ 5 ప్రకారం ఏదైనా భూసేకరణకు ముందు, ప్రభుత్వం వివరణాత్మక ప్రాజెక్ట్ సమాచారాన్ని మండల ప్రజా పరిషత్‌కి సమర్పించాలి. ఈ సమాచారంలో సమగ్ర ప్రాజెక్ట్ రూపురేఖలు, సామాజిక ప్రభావాలు, భూసేకరణ ప్రత్యేకతలు, కొత్త స్థిరనివాసుల గురించి సమాచారం, వారి తెగలపై సామాజిక ప్రభావం, ప్రభావిత వర్గాలకు ప్రతిపాదిత పరిహారం వంటివి ఉండాలి. అప్పుడు ఎంపిపి చట్టబద్ధంగా ప్రభావిత గ్రామ పంచాయతీ, గ్రామ సభలతో సంప్రదించి వారి అంచనాలు, సిఫార్సులను సేకరించాలి. ఈ సంప్రదింపుల తర్వాత, ఎం.పి.పి ఈ సిఫార్సులను ఏకీకృతం చేసి, భూసేకరణ అధికారికి తుది సిఫార్సును సమర్పించాలి. వారు ఈ సిఫార్సులకు కట్టుబడి ఉండాలి. లేదా తేడా చేస్తే వివరణాత్మక రాతపూర్వక సమాధానం అందించాలి. ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 6, వ్యక్తిగత, కమ్యూనిటీ అటవీ హక్కులను నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించడానికి, పర్యవేక్షించడానికి గ్రామసభను ప్రాథమిక అధికారంగా స్పష్టంగా పేర్కొంటుంది. అటవీ భూమిని లేదా అటవీ నివాసుల హక్కులను ప్రభావితం చేసే ఏదైనా ప్రాజెక్ట్ ప్రారంభం నుండే గ్రామసభ పాల్గొనాలని ఎఫ్.ఆర్.ఏ నిర్దేశిస్తుంది. అంతేకాకుండా, ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 4(డి) కమ్యూనిటీ అటవీ వనరులను నియంత్రించడానికి, వన్యప్రాణులు-జీవవైవిధ్య రక్షణకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడానికి గ్రామసభ అధికారాన్ని బలోపేతం చేస్తుంది. ఆదివాసీ తెగలు, కంపెనీలైన వాటాదారులు ఈ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని నిర్దేశిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియను దాటవేశారు. ఈ పి.ఎస్.పి లకు సంబంధించి, ఎటువంటి సమాచారం అందించబడలేదు. ఎటువంటి చర్చ జరగలేదు. పారదర్శకత లేదు. ఈ ప్రాంతాల్లోని ఆదివాసీలకు ఉద్దేశపూర్వకంగా దీన్ని గోప్యంగా ఉంచారు. ఆదివాసీ తెగల నుండి సంప్రదింపులు, సమ్మతి లేకపోవడాన్ని మనం గమనించాలి. షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమిని లీజుకు ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ భూ బదిలీ నియంత్రణ (ఎల్.టి.ఆర్) చట్టం ద్వారా నిషేధం. షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రైవేట్ సంస్థలు ప్రాజెక్టులను చేపట్టలేవని సుప్రీంకోర్టు 1997 సమతా కేసులో పేర్కొంది. అంతేకాకుండా, ఇది చట్టబద్ధమైన అవసరం అయినప్పటికీ, గిరిజన సలహా మండలి (టి.ఎ.సి)లో ఈ ప్రాజెక్టులపై చర్చ, ముందస్తు సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పటికీ టి.ఎ.సి ని నియమించలేదు. ఈ ఆరు ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వల్ల కలిగే భారీ స్థాయి స్థానభ్రంశం గురించి, ఆదివాసీ తెగ వర్గాల జీవనోపాధిని కోల్పోయే అవకాశం గురించి ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తుంది.



### అటవీ, వ్యవసాయ భూమి సేకరణ

యర్రవరం ప్రాజెక్టుకు అత్యధికంగా 735.63 ఎకరాలు, తరువాత గుజ్జిలి 673.13 ఎకరాలు, పెదకోట 499.44 ఎకరాలు, కురుకుట్టి 422.99 ఎకరాలు, కర్రివలస 377.99, చిట్టంపాడు 500 ఎకరాలు అవసరం. మొత్తం ఉద్దేశించిన 3,361.35 ఎకరాల భూ సేకరణకు ప్రభుత్వ ప్రణాళిక సిద్ధం చేసింది. కానీ వాస్తవానికి సుమారు పది వేల ఎకరాల అటవీ, వ్యవసాయ భూమికి నష్టం జరిగే అవకాశం ఉందని ఆదివాసీ తెగలు పేర్కొంటున్నాయి. భూసేకరణ సమస్యకు మించి, స్థానిక నీటి వనరులపై ప్రాజెక్టులు ఆధారపడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తాయి. ఈ పి.ఎస్.పి లలో ప్రతి ఒక్కటి ఎగువ, దిగువ జలాశయాన్ని నిర్మిస్తారు. దీనికి చాలా పెద్ద మొత్తంలో భూమి అవసరం. వరద ఉధృతితో వేలాది ఎకరాల అటవీ,వ్యవసాయ భూమి మునిగే అవకాశాలు చాలా ఎక్కువ.

### నీటి భద్రత-ఆందోళన

కురుకుట్టి, కర్రివలస పి.ఎస్.పి లు రెండూ బోదురుగెడ్డ నది నుండి నీటిని తీసుకోవడానికి నిర్ణయించబడ్డాయి. ఇది ఒడిశాలో ఉద్భవించి, ఆంధ్రప్రదేశ్ గుండా ప్రవహించి, నాగావళి నది పరీవాహక ప్రాంతంలోని సువర్ణముఖి నదిలో కలుస్తుంది. ఈ రెండు ప్రాజెక్టులు ఈ నదిపై నిర్మించిన దిగువ జలాశయాన్ని పంచుకుంటాయి. అదే సమయంలో, ఎర్రవరం (పి.ఎస్.పి) ఎర్రవరం, గనగుల గ్రామాల మధ్య ప్రవహించే ఒక చిన్న, పేరులేని ప్రవాహం నుండి నీటిని పొందాలని నిర్ణయించారు. నీరు తగ్గి చివరికి తాండవ జలాశయం ఖాళీ అవుతుంది. దిగువ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. శారద నదిలోకి ప్రవహించే రెండు చిన్న ప్రవాహాల నుండి నీటిని తీసుకునే ఓపెన్-లూప్ వ్యవస్థగా మొదట భావించిన గుజ్జిలి పి.ఎస్.పి, తరువాత పర్యావరణ సమస్యలకు ప్రతిస్పందనగా క్లోజ్డ్-లూప్ వ్యవస్థగా పున:రూపకల్పన చేయబడింది. ఇది ఇప్పుడు దిగువ జలాశయం నుండి 6.8 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోనాం జలాశయం నుండి నీటిని ఉపయోగించుకుంటుంది. బొడ్డేరు నదిపై నిర్మించిన కోనాం జలాశయం ప్రస్తుతం 12,638 ఎకరాల సాగునీటి ప్రాంతానికి సేవలు అందిస్తుంది.

# ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

### కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం


### విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

:ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టు÷-లో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ పక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు. కేటీ-ఆర్ నోటికొచ్చినట్లు-గా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీకి ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు- కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని, తద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా టీ-జీఐఐసీలో పడ్డాయని వివరించారు. ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై కేటీ-ఆర్ చేసిన వ్యాఖ్యలతో.. కంచ గచ్చిబౌలి భూములు.. హెచ్‌సీయూ, అటవీ శాఖవి కాదని తేలిపోయిందని కిరణ్‌కుమార్ అన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

# అక్రమంగా ధాన్యం తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**అక్షిత న్యూస్ అనంతగిరి**



అంతర్ రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలో రైస్ మిల్లులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పండిన ప్రతి గింజ రైతులకు మద్దతు ధర ప్రభుత్వం కల్పిస్తుందని సన్న రకాలకు 500 రూపాయల బోనస్ అందజేస్తుందని తెలిపారు అంతర్ రాష్ట్రాల నుండి అక్రమంగా వరి ధాన్యం తరలించకుండా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక టీములు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు సన్న వడ్లకు లావు వడ్లకు వేరువేరుగా దాన్యం కొనుగోల కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు ఎండల తీవ్రత దృష్ట్యా రైతులకు సిబ్బందికి తగిన సూచనలు చేశారు

# అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

### 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడించాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు- పొడిచింది. మోడీ దేశ అభువృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ఐపీఎల్లో ధోనీ మరో 2 రికార్డుల నమోదు

**అక్షిత ప్రతినిధి :**

కోల్ కతా నైట్ రైడర్స్ తో శుక్రవారం జరిగిన మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ రెండు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్ లో చెన్నై ఘోర పరాభవం పాలైంది. కొత్త కెప్టెన్ గా ధోనీ వచ్చినప్పటికీ, చెన్నైని గెలుపు బాటలోకి చేర్చలేక పోయాడు. ఇక ఈ మ్యాచ్ లో కెప్టెన్సీ చేయడం ద్వారా ఈ లీగ్ లో తొలిసారి సారథ్యం వహించిన అన్ క్యాప్డ్ ప్లేయర్ గా ధోనీ రికార్డులకెక్కాడు. నిజానికి ధోనీకి 500కిపైగా అంతర్జాతీయ మ్యాచ్ లు ఆడిన అనుభవం ఉంది. అయితే ఈ సీజన్ నుంచి బీసీసీఐ కొన్ని రూల్స్ మార్చడంతో అన్ క్యాప్డ్ ప్లేయర్ నిర్వచనం మారిపోయింది. ఒక ప్లేయర్ వరుసగా ఐదేళ్లపాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడకపోతే, అతడిని అన్ క్యాప్డ్ ప్లేయర్ కింద పరిగణించబడతారు. అందుకే ధోనీని అన్ క్యాప్డ్ ప్లేయర్ గా డిక్లేర్ చేసి, చెన్నై కేవలం 4 కోట్ల రూపాయలకే అతడిని కైవసం చేసుకుంది. నిజానికి ఈ మూవ్.. ధోనీ కోసమే సీఎస్కే ఫేవర్ లో తీసుకున్నదిగా కొంతమంది ఆరోపించారు. ఇలా ధోనీ తప్ప మరే ఆటగాడు అన్ క్యాప్డ్ ప్లేయర్ హోదాలో బరిలోకి దిగలేదు. వేలంలో పర్స్ మనీని మిగిల్చుకునేందుకు చెన్నైకి ఈ మూవ్ దోహదపడిందని విశ్లేషకులు పేర్కొన్నారు. ఇక అతిపెద్ద వయసులో కెప్టెన్ గా వ్యవహరించిన ప్లేయర్ గా ధోనీ మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 43 ఏళ్ల 278 రోజుల



వయసులో ధోనీ.. సీఎస్కేకు నాయకత్వం వహించాడు. దీంతో తన పేరిటే ఉన్న అత్యంత ఎక్కువ వయసులో కెప్టెన్సీ రికార్డు (41 ఏళ్లు)ను ధోనీ సవరించాడు. నిజానికి 2008-23 వరకు ధోనీ సీఎస్కే కెప్టెన్ గా వ్యవహరించాడు. ఆ జట్టుకు ఐదు టైటిల్స్ అందించాడు. ఆ తర్వాత 2024 సీజన్ లో రుతురాజ్ గైక్వాడ్ కు సారథ్య బాధ్యతలు అప్పగించాడు. అతనికి మోచేయిలో ఫ్రాక్చర్ రావడంతో ధోనీ తాజాగా పగ్గాలు చేపట్టాడు. సీఎస్కే చెత్త రికార్డును నమోదు చేసింది. ఈ మ్యాచ్ లో 103/9 చేసిన సీఎస్కే.. సొంతగడ్డపై అత్యల్ప స్కోరును నమోదు చేసింది. శుక్రవారం చేపాక్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో సీఎస్కే టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 103 పరుగుల స్వల్ప స్కోరు చేసింది. శివమ్ దూబే (29 బంతుల్లో 31, 3 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. సునీల్ నరైన్ కు మూడు వికెట్లు దక్కాయి.




అనంతరం ఛేదనను కేకేఆర్ ఆడుతూ పాడుతూ ఛేదించింది. 10.1 ఓవర్లలోనే 2 వికెట్లకు 107 పరుగులు చేసి, గెలుపొందింది. సునీల్ నరైన్ (18 బంతుల్లో 44, 2 ఫోర్లు, 5 సిక్సర్లు)తో మెరుపు బ్యాటింగ్ చేయడంతో ఈజీ విక్టరీని సొంతం చేసుకుంది. నూర్ అహ్మద్ ఒక వికెట్ ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ విజయంతో కేకేఆర్ పాయింట్ల పట్టికలో తన మూడో స్థానాన్ని పటిష్ఠం చేసుకుంది.



## కోహ్లీకి షాక్ ఇచ్చిన పూమా

**అక్షిత ప్రతినిధి :**

అంతర్జాతీయ క్రికెట్‌లో దూకుడు స్వభావం అంతకు మించిన ఆట తీరుతో కోట్ల మంది అభిమానులు సంపాదించుకున్నాడు విరాట్ కోహ్లీ. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2025లో చాలా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇలాంటి టైంలో ఆయన ఆదాయానికి సంబంధించిన ఓ వార్త సంచలనంగా మారుతోంది. ఇప్పటికే ఆయన టీ 20 ఫార్మాట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. వన్డేలు, టెస్టులు ఎన్ని సంవత్సరాలు ఆడతాడో తెలియదు. అందుకే కొన్ని కీలక కంపెనీలు తమ ఒప్పందాలను పునరుద్ధరించడానికి ఆలోచిస్తున్నారు. పుమా కంపెనీ ఒప్పందం ఈ ఏడాదితో ముగిసింది. ఇప్పుడు ఎంఆర్‌ఎఫ్‌తో ఒప్పందం కూడా ఈఏడాదితో ముగియనుంది. భారతీయ క్రికెటర్ విరాట్ కోహ్లీ స్పోర్ట్స్ కంపెనీ 'పుమా' మధ్య ఒప్పందం క్లోజ్ అయింది. 8 సంవత్సరాల తర్వాత వారి ఒప్పందం ముగిసింది. దీన్ని పునరుద్ధరించేందుకు ఆ సంస్థ అంగీకరించడం లేదు. ఇలాంటి పెద్ద సంస్థలు ఒప్పందాలు కొన్ని సంవత్సరాలకు చేసుకుంటారు. కానీ కోహ్లీ ఎన్నేళ్లు ఆడతాడో తెలియకపోవడంతో పుమా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. కొత్త క్రీడాకారుడితో ఒప్పందం చేసుకునేందుకు ఆ సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ పుమాతో ఒప్పందం కారణంగా కోహ్లీ రూ. 110 కోట్లు సంపాదించాడు.విరాట్‌తో ఒప్పందం పూర్తి అవ్వడం రెన్యూవల్ చేసుకోకపోవడంపై ఆ సంస్థ ప్రతినిధులు కీలక వ్యాఖ్యలు చేశారు. లాంగ్ రన్‌లో ఆడే కొత్త క్రీడాకారుడితో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు వాళ్లు చెబుతున్నారు. పుమాతో ఒప్పందం పూర్తి కావడంతో ఇప్పుడు కోహ్లీ ప్రత్నమ్నాయ మార్గాలపై దృష్టి పెట్టారు. అందుకే ఇండియన్ బ్రాండ్‌లు చూస్తున్నాడు. అందుకే అతను 'అగిలిటాస్' తో కలిసి నడవబోతున్నారు. లైవ్ మింట్‌లో వచ్చిన నివేదిక ప్రకారం... విరాట్ కోహ్లీ త్వరలోనే 'అగిలిటాస్'తో ఒప్పందం చేసుకోనున్నాడు. పుమా ఇండియా, సౌత్-ఈస్ట్ ఆసియా ప్రాంతాల మాజీ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ గంగూలీ ఈ 'అగిలిటాస్' సంస్థను 2023లో స్థాపించారు. ఈ సంస్థ క్రీడలకు సంబంధించిన వస్తువులు ఉత్పత్తి చేస్తోంది. భారతదేశం సహా విదేశాల్లో కూడా విక్రయిస్తుంది. గత సంవత్సరం ఈ సంస్థ భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలో విక్రయాల కోసం ఇటాలియన్ స్పోర్ట్స్ బ్రాండ్ 'లోటో' లైసెన్స్ కూడా పొందింది.ఈ నివేదికలో విరాట్ కోహ్లీ స్వయంగా 'అగిలిటాస్' సంస్థలో డబ్బు పెట్టుబడి పెట్టబోతున్నారని కూడా పేర్కొన్నారు. %ఖూా% 2025 జరుగుతున్న టైంలోనే కొత్త ఒప్పందంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# తగ్గేదేలే..

## తారస్థాయికి అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం అమెరికాపై చైనా 125 శాతం టారిఫ్‌లు

**బీజింగ్, అక్షిత ప్రతినిధి :**

: అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తారస్థాయికి చేరింది. అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ తాను ప్రకటించిన ప్రతీకార సుంకాల అమలును 90 రోజులపాటు నిలుపుదల చేసినా.. చైనాకు మాత్రం ఆ ఊరటనివ్వలేదన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం కూడా మరో 20 శాతం అదనపు సుంకాలు వేసి మొత్తం డ్రాగన్‌పై 145 శాతానికి చేర్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చైనా కూడా దీటుగా స్పందించింది. తమ దేశంలోకి వచ్చే అమెరికా వస్తూత్పత్తులపై మరో 41 శాతం టారిఫ్‌లు పడుతాయని స్పష్టం చేసింది. దీంతో అమెరికాపై చైనా అదనపు సుంకాల భారం 84 శాతం నుంచి 125 శాతానికి పెరిగిపోయింది. శనివారం నుంచి పెంపు అమల్లోకి రానున్నది. కాగా, పరస్పర సుంకాలపై అమెరికాతో చర్చలకు సిద్ధమని చెప్తూనే.. బెదిరింపులకు పాల్పడితే ఊరుకోబోమని చైనా హెచ్చరిస్తున్నది. ఇందుకు తగ్గట్టుగానే ట్రంప్ దూకుడుకు తగ్గట్టుగా జిన్‌పిన్ సర్కారు ముందుకెళు _న్నది చూస్తూనే ఉన్నాం. ఇక అమెరికా టారిఫ్‌ల పెంపు అంశాన్ని ప్రపంచ ఆర్థిక చరిత్రలో ఓ పెద్ద జోక్‌గా చైనా కస్టమ్స్ టారిఫ్ కమిషన్ అభివర్ణించింది. అంతేగాక 125 శాతం సుంకాల భారం వల్ల చైనాలో అమెరికా వస్తూత్పత్తులకు ఇక గిరాకీ ఉండబోదని, కాబట్టి మళ్లీ చైనాపై ట్రంప్ సుంకాలను పెంచినా.. దానికి మేమేమీ స్పందించబోమని కమిషన్ చెప్పింది. అయితే అమెరికా టారిఫ్‌లపై చివరిదాకా పోరాడుతామని పునరుద్ఘాటించింది.

### ఈయూతో కలిసి ఉమ్మడి పోరు

అమెరికా ప్రతీకార సుంకాలపై ఆయా దేశాల మద్దతు కూడగట్టే పనిలో బిజీబిజీగా ఉన్న చైనా.. యూరోపియన్ యూనియన్ (ఈయూ)పైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నది. ఈయూ కూటమిలో చాలా దేశాలు ఉండటం, ట్రంప్ ఎక్కువగా టారిఫ్‌లు వేసిన దేశాల జాబితాలో అవీ భాగం కావడంతో ఆ వైపు నుంచి డ్రాగన్ పావులు కదుపుతున్నది. ఇందులో భాగంగానే తాజాగా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పిన్.. ఈ టారిఫ్ వార్‌పై ఉమ్మడి పోరుకు పిలుపునిచ్చారు. అందులో భాగం కావాలని ఈయూను కోరారు. ఇక ఈ వాణిజ్య యుద్ధంలో ఎవరూ విజేత కాలేరన్న ఆయన ప్రపంచంపై ఈ తరహా విధానాలను అనుసరిస్తే ఒంటరిగా మిగిలిపోతారని ట్రంప్‌ను హెచ్చరించారు. ఇప్పటికే అమెరికా తీరుపై ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చైనా ఫిర్యాదు చేసిన సంగతి విదితమే.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## లక్షకు చేరువలో బంగారం..

**ఒక్కరోజే 6,250 పెరిగిన తులం ధర**

**పలికిన ఎగిసిన వైనం**

**దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ హైకి చేరిక**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైకి చేరాయి. శుక్రవారం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) తులం రేటు ఢిల్లీలో మునుపెన్నడూ లేనివిధంగా లక్ష రూపాయలకు సమీపిస్తూ రూ.96,450గా నమోదైంది. ఈ ఒక్కరోజే ఏకంగా రూ.6,250 పుంజుకోవడం గమనార్హం. జ్యుయెల్లర్స్, రిటైలర్స్ నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడం, దేశ-విదేశీ ఆర్థిక, వాణిజ్య పరిణామాలు, మదుపరుల పెట్టుబడులు వంటివి ధరలు పెరగడానికి కారణమయ్యాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ముఖ్యంగా అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం అంతకంతకూ ఉగ్రరూపం దాల్చుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లంతా స్టాక్, బాండ్ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను సురక్షిత మదుపు సాధనమైన బంగారం వైపునకు మళ్లిస్తున్నారని, ఇది కూడా గ్లోబల్ మార్కెట్‌లో పసిడి ధరల పరుగులకు దారితీస్తున్నదని మార్కెట్ నిపుణులు ప్రస్తుత ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు.

**హైదరాబాద్‌లో..**

హైదరాబాద్‌లోనూ పుత్తడి ధరలు సరికొత్త రికార్డులను తాకాయి. 24 క్యారెట్ 10 గ్రాములు రూ.95,400 పలికింది. ఈ ఒక్కరోజే రూ.2,020 ఎగబాకింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత లేదా నగల బంగారం) తులం విలువ కూడా రూ.1,850 ఎగిసి రూ.87,450గా ఉన్నది. ఇదిలావుంటే వెండి ధర రూ.95,500కు పెరిగింది. గతంతో పోల్చితే రూ.2,300 పుంజుకున్నది. కొనుగోలుదారులు, పరిశ్రమ వర్గాల నుంచి డిమాండ్ పెరుగుతుండటం వల్లే రేట్లు పెరుగుతున్నాయని బులియన్ ట్రేడర్లు చెప్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 3,237.39 డాలర్లుగా ఉన్నది.

**ఫ్యూచర్ మార్కెట్‌లో..**

ఫ్యూచర్ మార్కెట్‌లోనూ బంగారం ధరలు దౌడు తీస్తున్నాయి. గతంలో ఎన్నడూలేనంతగా పెరిగి ఆల్‌టైమ్ హై రికార్డుల్ని నెలకొల్పాయి మరి.

# జీవితం...యువతకు ఆదర్శం

## వనజీవి రామయ్య పర్యావరణ ప్రేమికుడు

## జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వారామారావు

**మిర్యాలగూడ ఏప్రిల్ 12:-**



వనజీవి రామయ్య జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని పర్యావరణాన్ని పరిరక్షించడంలో తోడ్పడాలని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు అన్నారు. వనజీవి రామయ్య మృతి పర్యావరణ ప్రేమికులకు తీరనిలోటని పర్యావరణాన్ని పరిరక్షిస్తే అది మనలను రక్షిస్తుందనే విషయాన్ని ఈ సమాజానికి నేర్పించిన గొప్ప పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య అని కొనియాడారు. జన విజ్ఞాన వేదిక ఆయన భావజాలాన్ని తప్పకుండా నెరవేరుస్తుందని, రామయ్య మృతి పట్ల వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ ల ఉన్నారు.

# ధర్మ రక్షణకు పాటు పడాలి





**మిర్యాలగూడ, ఏప్రిల్ 12: అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో హనుమాన్ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు సీతారామాంజనేయ ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ వ్యాస పీఠం అధిపతి శ్రీశ్రీశ్రీ శాంతానంద్ గిరిమహారాజ్ స్వామి భక్తులనుద్దేశించి మాట్లాడారు. ధర్మ రక్షణకు పాటు పడాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పి కె.రాజశేఖరరాజు, మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ కౌన్సిలర్లు దుర్గా సత్యం, ఉదయభాస్కర్, పొదిల వెంకన్న, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏడవల్లి శ్రీనివాస్ రెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు జి. సుధాకర్, ఉమాకర్ రెడ్డి, మందడి లక్ష్మమ్మ, రవీంద్ర, రైస్ మిలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ, బండారు కుశలయ్య, బిజెపి నేతలు సాధినేని శ్రీనివాసరావు, బంటు సైదులు, కనపర్తి సత్యప్రసాద్, కె.హనుమంతరెడ్డి, వనం మదన్ మోహన్ తదితరులు పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయాత్ర ఆలయం నుంచి మేళతాళాల, డీజే భక్తి గీతాలు, మహిళల కోలాటాల మధ్య ప్రారంభమైంది. పట్టణంలోని ప్రధాన వీధుల గుండ శోభాయాత్ర సాగింది. పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు

## పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది

## ప్రభుత్వం తీరుపై మండిపడ్డ

## బిఆర్ఎస్ నేత కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు. బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు- రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీ-ఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీ-ఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.

# నిర్లక్ష్యం వహిస్తే బ్లాక్ లిస్ట్

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి

## ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి

## రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్ష

**వరంగల్, అక్షిత బ్యూరో:**





ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి పనులను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత టెండర్ దారులను బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి బేషజాలు లేకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద జిల్లా అయిన వరంగల్ ను అభివృద్ధి చేసుకోవడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. ఎస్సీ డెవలప్మెంట్ కింద ఇచ్చిన సిసి రోడ్లను అధికారులు పూర్తి చేయాలన్నారు. అధికారులు కాంట్రాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తయ్య విధంగా దృష్టి సారించాలన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వారం రోజుల్లో అన్ని టెండర్లు పూర్తిచేసుకుని పనులను ప్రారంభించాలన్నారు. రోడ్లు ఇక అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టడానికి సమీక్ష సమావేశాన్ని అధికారులతో నిర్వహించినట్లు పేర్కొన్నారు. పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు చెల్లిస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బాగా పనిచేసిన కాంట్రాక్టర్లకు మిగతా చోట్ల పనులను అప్పగిస్తామన్నారు. గడువును నిర్ణయించుకొని పనులు పూర్తయ్య విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తికానిచోట్ల పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకుల మరమ్మతులు ఉన్నట్లయితే సత్వరమే చేయించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య తక్కువ ఉన్నచోట్ల సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి అనితా రామచంద్రన్ కు సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర సౌకర్యాలను సమకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కంకర వేసిన రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు పూర్తి అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. జనగామ జిల్లాలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, వంతెన, ఇతర అభివృద్ధి పనులు, సమస్యలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరంలోని అంగన్వాడి కేంద్రాల్లో సరైన వసతులు లేవని, వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పంచాయతీరాజ్ ఈఎన్సీ కనక రత్నం, ఆర్ డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, కన్నెకంటి బ్రహ్మంబాబు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలు

## బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డికి పరువు నష్టం నోటీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీ-జీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పకపోతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తదుపరి టీ-జీపీఎస్సీపై రాకేష్ రెడ్డి ఎటువంటి ఆరోపణలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టద్దని ఆంక్షలు విధించింది. గ్రూప్ 1 మెయిన్స్‌లోని అన్ని పేపర్లను రీ వాల్యుయేషన్ చేయాలని, వాల్యుయేషన్‌లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సరిద్దాలని రాకేష్ రెడ్డి ఇటీవల మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో తెలుగు మీడియం అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గ్రూప్ -1 మెయిన్స్ రాసిన వారిలో 40 శాతం తెలుగు మీడియం అభ్యర్థులు ఉన్నారని.. కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో రాలేదని తెలిపారు. ఈ మెయిన్స్ పరీక్షలను 45 కేంద్రాల్లో నిర్వహిస్తే కేవలం రెండు కేంద్రాల్లోనే 72 మంది ఎలా ట్యాప్ ర్యాంక్‌లో నిలిచారో టీ-జీపీఎస్సీ చెప్పాలన్నారు. టీ-జీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియంను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. 18, 19వ కేంద్రాల్లో అవకతవలకు జరిగాయనే అనుమానం ఉందన్నారు. ఏపీపీఎస్సీలో 6 వేల పేపర్లను దిద్దేందుకు 40 రోజుల సమయం తీసుకుంటే.. ఇప్పుడు 20 వేల పేపర్లను అతి తక్కువ సమయంలో ఎలా దిద్దారని ప్రశ్నించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణే తప్పుల తడక అంటూ రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై టీ-జీపీఎస్సీ సీరియస్ అయ్యింది. తప్పుడు ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిందే అంటూ రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీ-సులు జారీ చేసింది.

-----------------

# విజయశాంతి దంపతులకు బెదిరింపులు

## చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో పోలీస్ కేసు నమోదు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటె-ట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మిా ఇద్దరినీ చంపేస్తా - రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు ... తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్ స్పందించకపోవడంతో.. చివరికి డబ్బులు ఇవ్వకపోతే నిన్ను, నీ భార్య విజయశాంతిని రోడ్డు మీదికి ఈడుస్తా.. ఇద్దరినీ చంపేస్తానంటూ చంద్రశేఖర్ బెదిరింపులకు దిగాడు. దీంతో విసిగిపోయిన విజయశాంతి దంపతులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# దమ్ముంటే ఆ ఎంపి ఎవరో చెప్పండి

## కెటీఆర్‌కు ఎంపి డికె అరుణ సవాల్

**విజయవాడ,అక్షిత ప్రతినిధి :**

సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతోంది.. మాజీ మంత్రి కేటీఆర్ ఈ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీపై ఆరోపణలు గుప్పించారు.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూనే.. ఓ బీజేపీ ఎంపీకి కూడా సంబంధం ఉందని కామెంట్ చేశారు.. ఈ నేపథ్యంలో కేటీఆర్‌పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేటీఆర్ కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి కదా అని సవాల్ చేశారు.. ఎవరి గురించి మాట్లాడాడో చెప్పకుండా... ఒక ఎంపీ అని గాలివార్త చెప్తే సరిపోదు కదా. అని నిలదీశారు.. దక్షిణాదిపై భారతీయ జనతా పార్టీ ఫోకస్ పెట్టింది.. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో విజయవంతంగా ఎనిమిది మంది ఎంపీలు గెలిచాం... ఆంధ్రాలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారన్న డీకే అరుణ.. ఆంధ్రలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది... తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి రాబోతుందన్నారు.. ఏపీలో కూడా మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరూ ఒక్కటే కాబట్టి... తమిళనాడులో జరిగిన స్టాలిన్ సమావేశానికి వెళ్లారని విమర్శించారు.. తమిళనాడులో తండ్రీ కొడుకులే ఉండాలనుకుంటున్నారు కాబట్టి.. ఏదేదో కామెంట్ చేస్తున్నారు అంటూ ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది!

సోషల్‌మీడియా ట్రోలర్స్‌పై అగ్ర కథానాయిక త్రిష ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిది విషపూరిత మనస్తత్వమని, అలాంటి వారు రాత్రిళ్లు ప్రశాంతంగా ఎలా నిద్రపోగలుగుతారని ప్రశ్నించింది. 'పనీపాట లేకుండా ఖాళీగా ఉంటూ పిచ్చి పోస్ట్‌లతో కాలక్షేపం చేయడమేనా మీ పని? నిజంగా మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది. అలాగే మీతో పాటు ఉండే సన్నిహితులు, స్నేహితుల విషయంలో బాధగా అనిపిస్తున్నది. పిరికివారు, మానసిక స్థితి సరిగ్గా లేని వారు మాత్రమే అకారణంగా విద్వేషాన్ని ప్రదర్శిస్తారు. మీ అందరికి మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆ దేవున్ని కోరుకుంటున్నా' అని త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. గతంలో కూడా సోషల్‌మీడియా తప్పుడు వార్తలపై త్రిష అసహనం వ్యక్తం చేసింది. అజిత్‌తో కలిసి త్రిష నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమాలో త్రిష పర్‌ఫార్మెన్స్‌పై కొందరు ట్రోల్స్ చేశారు. తమిళ అమ్మాయి అయివుండి వేరే వాళ్లతో డబ్బింగ్ చెప్పించడం ఏమాత్రం బాగోలేదని విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రోలర్స్‌ను ఉద్దేశించి త్రిష తాజా పోస్ట్ పెట్టిందని అంటున్నారు.



# కేన్స్ చిత్రోత్సవంలో 'హోమ్ బౌండ్'



ఇషాన్ ఖట్టర్, జాన్వీకపూర్ కీలక పాత్రల్లో నటించిన 'హోమ్ బౌండ్' చిత్రం ప్రతిష్టాత్మక కేన్స్ అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శితం కానుంది. 'అన్ సర్టెన్ రిగార్డ్' కేటగిరిలో ఈ సినిమాను స్క్రీనింగ్ చేయబోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా కళాత్మక విలువలతో రూపొందించిన చిత్రాలను ఈ విభాగంలో ప్రదర్శిస్తారు. హైదరాబాద్‌కు చెందిన నీరజ్ ఘైవాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఆయన తొలిచిత్రం 'మసాన్' (2015) సైతం కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శనకు ఎంపిక కావడం విశేషం. మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్ వేదికగా జరగనున్న 78వ కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో 'హోమ్ బౌండ్' చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. తన సినిమా కేన్స్‌కు ఎంపిక కావడం పట్ల జాన్వీకపూర్ ఇన్‌స్టా వేదికగా ఆనందం వ్యక్తం చేసింది. భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి తెలియజెప్పిన క్షణాలివని, ఇది తన బృందం మొత్తానికి దక్కిన గౌరవమని వ్యాఖ్యానించింది. భారతీయ కథల గొప్పదనాన్ని ప్రపంచం గుర్తిస్తున్నదని చిత్ర నిర్మాతల్లో ఒకరైన కరణ్‌జోహార్ అన్నారు.




# అన్నాదమ్ముల అనుబంధం


'అప్‌డేట్ అయిన తమ్ముడు, అమాయకుడైన అన్న మధ్య జరిగే స్వచ్ఛమైన కథ ఇది. నా రియల్‌లైఫ్ క్యారెక్టర్ ఈ సినిమాలో కనిపిస్తుంది' అన్నారు సంపూర్ణేష్ బాబు. ఆయన హీరోగా నటిస్తున్న చిత్రం 'సోదరా'. మోహన్ మేనంపల్లి దర్శకుడు. సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల 25న విడుదలకానుంది. గురువారం ట్రైలర్‌ను దర్శకుడు సాయిరాజేష్, నిర్మాత ఎస్‌కేఎన్ ఆవిష్కరించారు. సంపూర్ణేష్‌బాబుతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, సంపాదించిన డబ్బుతో అందరికి సహాయం చేస్తుంటాడని, ఆయన నిజమైన స్టార్ అని సాయిరాజేష్ అన్నారు. ఒక షో బుక్ చేసి మిత్రులందరికి ఈ సినిమా చూపిస్తానని ఎస్‌కేఎన్ తెలిపారు. అన్నదమ్ముల అనుబంధం విలువ చెప్పే చిత్రమిదని హీరో సంజోష్ పేర్కొన్నారు.



# మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో?

అల్లు అర్జున్–అట్లీ కాంబినేషన్‌లో పాన్ వరల్డ్ సినిమా ప్రకటన ఇటీవల వెలువడిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరాంతంలో ఈ ప్రాజెక్ట్ సెట్స్‌మీదకు వెళ్లనుంది. భారీ విజువల్స్‌తో హాలీవుడ్ స్థాయి హంగులతో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నారు. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనుంది. 'పుష్ప' ఫ్రాంచైజీ తర్వాత అల్లు అర్జున్ నటిస్తున్న చిత్రమిదే కావడంతో దేశవ్యాప్తంగా అభిమానులు ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమా కథాంశం ఏమిటన్నది సస్పెన్స్‌గా మారింది. ఈ విషయంలో భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. భారతీయ మూలాల నేపథ్యంలో సాగే సైన్స్ ఫిక్షన్ ఇదని, సూపర్‌హీరో తరహాలో ఉంటుందని కొందరు ఊహాగానాలు చేస్తుండగా, మరికొందరేమో మాఫియా నేపథ్యంలో నడిచే కథాంశమిదని చెబుతున్నారు. ఓ ఇంటర్నేషనల్ డాన్ చుట్టూ అల్లుకున్న ఈ కథ ఇండియన్ స్క్రీన్‌పై మునుపెన్నడూ చూడని మేకింగ్‌తో ప్రేక్షకుల్ని అబ్బురపరుస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇవన్నీ కేవలం ఊహాగానాలేనని, చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వస్తేనే కథాంశం విషయంలో స్పష్టత వస్తుందంటున్నారు.





# వందేళ్ల నిరీక్షణ ఫలం

ప్రపంచ సినిమాలో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ పురస్కారాల్లో 'బెస్ట్ స్టంట్ డిజైన్' ' పేరుతో కొత్త కేటగిరీని తీసుకొచ్చారు. ఈ విషయాన్ని ఆస్కార్ కమిటీ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. అద్భుత పోరాటఘట్టాలతో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసిన చిత్రాలను ఈ విభాగం క్రింద ఎంపిక చేయనున్నారు. ఈ కేటగిరీ అనౌన్స్‌మెంట్ సందర్భంగా ఆస్కార్ కమిటీ.. 'మిషన్ ఇంపాజిబుల్' 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' చిత్రాలతో పాటు 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రాలతో కూడిన పోస్టర్‌ను సోషల్‌మీడియాలో పంచుకుంది. 2028లో ఆస్కార్ వందేళ్ల ఉత్సవాన్ని పురస్కరించుకొని 'బెస్ట్ స్టంట్ డిజైన్' కేటగిరీలో తొలి అవార్డును అందించనున్నారు. ఈ నేపథ్యంలో అగ్ర దర్శకుడు రాజమౌళి తన ఎక్స్ ఖాతాలో ఆస్కార్ కమిటీ నిర్ణయంపై ఆనందం వ్యక్తం చేశారు. 'వందేళ్ల నిరీక్షణ తర్వాత ఆస్కార్ కమిటీ 'స్టంట్ డిజైన్' విభాగంలో అవార్డును ప్రకటించడం ఆనందంగా ఉంది. ఇదొక చారిత్రాత్మక సందర్భం. ఈ కేటగిరీ కోసం కృషి చేసిన స్టంట్ కమ్యూనిటీకి, ఆస్కార్ కమిటీకి నా కృతజ్ఞతలు. అన్నింటికంటే ముఖ్యంగా 'ఆర్‌ఆర్‌ఆర్'కు సంబంధించిన యాక్షన్ విజువల్స్‌ను అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో జత చేయడం థ్రిల్లింగ్‌గా అనిపించింది' అని రాజమౌళి పేర్కొన్నారు.

# రిస్క్ ఉంటేనే సక్సెస్ అవుతాం

'సినిమాల మీద పాషన్‌తో ఇండస్ట్రీలోకి వచ్చాను. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను ప్రేక్షకులకు అందించాలన్నదే నా లక్ష్యం' అన్నారు నిర్మాత డి.మధు. ఆయన నిర్మించిన తాజా చిత్రం 'ఓదెల–2' ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. తమన్నా నాగసాధువు పాత్రలో డివోషనల్‌గా థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సంపత్‌నంది సూపర్‌విజన్‌లో అశోక్‌తేజ డైరెక్ట్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మాత డి.మధు పాత్రికేయులతో ముచ్చటించారు. 'ఓదెల' తొలిభాగం తనను బాగా ఎక్సైట్ చేసిందని, అందుకే సీక్వెల్‌లో భాగమయ్యానని ఆయన తెలిపారు.

# గంగాధర్ జీవితం ఆదర్శ ప్రాయం

### తిరునగరు గంగాధర్ కు ఘన నివాళులు

### మాజీ మున్సిపల్ చైర్మన్లు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, స్వాతంత్ర సమర యోధుడు, మాజీ సర్పంచ్ తిరునగరు గంగాధర్ జయంతి సందర్భంగా శనివారం గంగాధర్ కుటుంబ సభ్యులు, మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్లు తిరునగరు భార్గవ్, తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, మెరుగు రోశయ్య, ఆర్.భవానీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద గంగాధర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గంగాధర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. నాయకులు డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్, సైదిరెడ్డి, ఎండి.ఖాదర్, రేపాల రమేష్, రాయపూడి భవాని, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు కేంద్రం కుట్ర

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య విమర్శ

**అక్షిత న్యూస్ అనంతగిరి**

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర%శీ% ప్రభుత్వం కుట్ర పన్నుతుందని కేంద్రం ఆటలు సాగనివ్వ బోమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య అన్నారు.. శనివారం నాడు అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగో జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వం రైతాంగ మరియు వ్యవసాయ కూలీల జీవితాలను ధ్వంసం చేసేందుకు కంకణం కట్టుకున్నదని అర్థమవుతుందని, అందుకే వ్యవసాయానికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిందని, పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు ప్రతి బడ్జెట్లోనూ నిధుల కోత విధించి మెల్లమెల్లగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు తప్పనిసరిగా 307 రూపాయలు చెల్లించాలని కేంద్రం చట్టంచేసిందని, గ్రామీణప్రాంతాల్లో 200 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని ప్రతి ఉపాధి కూలీకి 350 రూపాయలు తప్పనిసరిగా చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కొలతలతో సంబంధం లేకుండా 700 రూపాయల వేతనం ఇవ్వాలన్న తమ డిమాండ్ ను పరిశీలించాలని ఆయన కోరారు. ఉపాధి ప్రదేశంలో ప్రభుత్వ ఇవ్వాల్సిన అన్ని రకాల సౌకర్యాలు ప్రజలకు అందడం లేదని



మంచినీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పనిముట్లు మెడికల్ కిట్ టెంట్లు ఇలాంటి సౌకర్యాల కోసం వ్యవసాయ కార్మిక సంఘం పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ మహాసభకు రెమిడాల రాజు అధ్యక్షత వహించగా. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి బత్తినేని హనుమంతరావు, మండవ వెంకటేశ్వర్లు మేకల శ్రీనివాసరావు చింత్రియాల రవి నీలం నాగభద్రం బత్తిని గౌడ్ వీరబాబు, లాల్ సాబ్ నూకల శ్రీనివాస్ పాల్గొన్నారు



# వ్యవసాయ హబ్‌గా నల్గొండ







## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లాను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇక్కడి వాతావరణం, నీటి వసతులు, నూతన పంటల సాగు ,వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని నల్గొండ ను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం, కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఫాక్స్ నట్ మఖాన ప్రయోగాత్మక సాగును ప్రారంభించారు. రైతులు బాగుపడేందుకు ఒకే పంట పై ఆధారపడకుండా పంట మార్పిడి దిశగా వెళ్లాలని కలెక్టర్ సూచించారు .ఒకే పంటను సాగు చేయడం వల్ల కరువు లేదా తెగులు వంటివి సోకినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతారని, అలా నష్టపోకుండా పంటల మార్పిడి పాటించినట్లయితే ఎక్కువ లాభాలు వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సాధారణ పంటలు కాకుండా కొత్తరకం పంటలు సాగు చేయాలన్న ఉద్దేశంతో జిల్లా నుండి 4 వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల బృందాన్ని గత మార్చిలో బీహార్ రాష్ట్రంలోని దర్భంగ మఖాన స్టేషన్ పంపించడం జరిగిందని, ఈ బృందం అక్కడ మఖాన సాగు గురించి విత్తనం మొదలుకొని పంట కోత వరకు అన్ని విషయాలను అధ్యయనం చేసి ఇక్కడి రైతులతో వారి అనుభవాలను పంచుకున్నారని తెలిపారు. నల్గొండ జిల్లాలో మఖాన సాగులో భాగంగా ప్రయోగాత్మకంగా కంప సాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో ముందుగా ఒక ఎకరం విస్తీర్ణంలో మఖాన సాగును చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, ఇందుకు 10 కిలోల విత్తనం వాడడం జరుగుతున్నదని, రెండు ,మూడు నెలల్లో ఈ విత్తనం ఒక ఎకరం క్షేత్రానికి తరలించనున్నట్లు తెలిపారు. పూర్తి సాంకేతికంగా పండించనున్న మఖాన సాగులో భాగంగా కంపసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంతో పాటు, కట్టంగూర్ రైతు ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో 3 ఎకరాలలో, నకిరేకల్ నియోజకవర్గంలో 2 ఎకరాలు, కొండమల్లేపల్లిలో 4 ఎకరాలలో మఖాన సాగును చేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అయితే చాలామందికి మఖాన సాగు బీహార్ లాంటి రాష్ట్రంలో మాత్రమే వాతావరణం అనుకూలంగా ఉంటుందని, నల్గొండ జిల్లాలో వాతావరణం అనుకూలంగా ఉంటుందా? లేదా? అనే అపోహలు ఉన్నాయని, వీటిన్నింటిని పక్కనపెట్టి నూతన పంటల సాగుపై చర్యలు తీసుకోవడంలో భాగంగా తాము తొలిమెట్టు ఎక్కినట్లుగా భావిస్తున్నామన్నారు. ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ మఖాన పంటలో భాగంగా 60 శాతం పంట దిగుబడి వచ్చినా ఇక్కడే మఖాన ప్రాసెసింగ్ యూనిట్ ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. అలాగే కట్టంగూరు రైతు ఉత్పత్తి సంస్థ సహకారంతో మహిళా బజార్లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. నల్గొండ జిల్లా సాధారణ పంటలతో పాటు, వివిధ రకాల కొత్త పంటలను సాగు చేసేందుకు ఇక్కడ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, వాతావరణం తో పాటు, మరిన్ని నీటి పారుదల సౌకర్యాలు రానున్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నల్గొండను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు , రైతులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునీకరణను రైతులు అనుసంధానం చేసుకొని నూతన వంటలు పండించేందుకు కొత్త వంగడాలను పండించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే వ్యవసాయంలో వస్తున్న నూతన పద్ధతులపై రైతులకి కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం తో పాటు, కొండమల్లపల్లిలో ఉన్న కెవికె క్షేత్రస్థాయి ప్రదర్శనలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయని , జిల్లా యంత్రాంగం తరఫున ఇకపై క్షేత్రస్థాయిలో సందర్శనలు ఏర్పాటు చేస్తామన్నారు . ఆర్గానిక్ వ్యవసాయంపై ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపుతున్నందున ఆర్గానిక్ వ్యవసాయంపై అవకాశాలు, ముఖ్యంగా కూరగాయలు, బత్తాయి,నిమ్మ వంటివి పండించేందుకు తక్కువ ఎరువుల వినియోగం ,ఎక్కువ దిగుబడులు సాధించేందుకు రైతులను క్షేత్రస్థాయి అధ్యాయానికి పంపిస్తామన్నారు. అలాగే కొండమల్లేపల్లిలో బత్తాయి, నిమ్మ శాస్త్రీయ పరంగా అధిక దిగుబడుల సాధనకు పరిశోధన చేస్తున్నారని, రైతులు వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంప సాగర్ లో ఉన్న వ్యవసాయ పరిశోధన క్షేత్రం దేశంలోఎక్కడా లేనివిధంగా లక్ష తొమ్మిది వేల క్వింటాల్ల నూతన విత్తన ఉత్పత్తిని చేపడుతున్నదని, ఎంతోమంది విద్యార్థులను చదివిస్తున్నదని అన్నారు .రైతులు వరి పైనే కాకుండా ఆరుతడి, ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని, ముఖ్యంగా వాణిజ్య పంటలపై దృష్టి పెట్టాలన్నారు . ఉదాహరణకు జామ పంటతో కిలో 300 రూపాయల వరకు ఆదాయం అర్జించే అవకాశం ఉందని, రైతులు పంటలకు సంబంధించి కొత్త ప్రయోగాలు చేయాలని ,అయితే వారంతకు వారే ప్రయోగాలు చేయకుండా శాస్త్రీయ పద్ధతిలో చేయాలని ,ఇందుకు కంప సాగర్, కొండమల్లేపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రాల సహకారం తీసుకోవాలని చెప్పారు. మిర్యాలగూడ ప్రాంతం కాలువల కింద సేద్యం చేస్తున్నారని, రెండో పంటకు కూడా ప్రభుత్వం నీరు ఇస్తున్నదని, అయితే వీటిని ఊరికే ఉపయోగించుకోకుండా వివిధ రకాల కొత్త పంటలను పండించేందుకు రైతులు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు .అయితే కొత్త పంటలు పండించడం వల్ల వచ్చే దిగుబడిని మార్కెట్ చేసుకునేందుకు రైతుల సందేహాల పరిష్కారంలో భాగంగా రైతు ఉత్పత్తిదారుల కేంద్రాలతో మాట్లాడి రైతు బజార్లు, ఆర్గానిక్ బజార్లను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ శాసనసభ్యులు, కట్టంగూర్ రైతు ఉత్పత్తిదారుల కేంద్రం అధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం ,మహిళల సాధికారత పట్ల మక్కువ చూపుతున్న జిల్లా కలెక్టర్ వ్యవసాయంలో కొత్త పద్ధతులు తేవడంతో పాటు, మఖాన సాగుకు బీహార్ ఉత్తరప్రదేశ్ కు జిల్లా శాస్త్రవేత్తలను పంపించి ఇక్కడ పండించేందుకు చర్యలు తీసుకోవడం సంతోషకరమన్నారు. కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ప్రాథమికంగా మఖాన సాగును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు వరి పైన ఆధారపడకుండా, బహుళ పంటలు పండించాలని ,మన ప్రాంతం తో పాటు, దేశంలో ఉన్న వివిధ రకాల పంటలను ఆహ్వానించాలని, కొత్త పంటలు, వంగడాలను పండించాలన్నారు. ముఖ్యంగా మఖానాకు సంబంధించి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, 250 గ్రాముల పాకెట్ 300 రూపాయలకు అమ్ముతున్నారని, ఈ మఖాన షుగర్ పేషెంట్లకు బాగా ఉపయోగపడుతుందని, ఆహారపు అలవాట్ల వల్ల షుగర్ ను తగ్గించుకోవచ్చని, ముఖ్యంగా మనం ఆచరించే పద్ధతులు, ఆహారపు అలవాట్ల వల్ల వయసును పెంచుకునే ఆస్కారం మనిషికీ ఉందని, కట్టంగూరు రైతు ఉత్పత్తి కేంద్రం ద్వారా 3 ఎకరాలలో మఖాన సాగుకు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, కంప సాగర్ హెడ్ లింగయ్య, వ్యవసాయ శాస్త్రవేత్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంప సాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో పంటలను పరిశీలించారు. అంతేకాక మొక్కలు నాటి, మఖాన సాగు విత్తనాలను వ్యవసాయ క్షేత్రంలో చల్లారు.

# ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అదుపు తప్పి మాట్లాడితే కార్యాచరణ ప్రకటిస్తాం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం శనివారం హనుమకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యుల దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కార్యక్రమానికి హాజరైన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ 15 రోజుల నుండి కడియం శ్రీహరి సోయి తప్పి మాట్లాడుతున్నాడని,దేవునూర్ భూములను కబ్జా చేస్తున్నాడు... ఆ భూములపై స్థానిక జిల్లా మంత్రి, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఏమీ మాట్లాడడం లేదని హెచ్‌సీయూ భూములపై కూడా ఏమీ మాట్లాడడం లేదని ప్రజలను పట్టించుకోవడం లేదని రాజేందర్ రెడ్డి ఈ రోజు ప్రెస్ మీట్ లో కేటీఆర్‌పై మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో కేటీఆర్ పెద్ద అబద్ధాలు అడుతున్నాడని అని తాను చిన్నగా ఉండి కేటీఆర్‌పై మాట్లాడుతున్నావని ఇదే రకంగా రాజేందర్ రెడ్డి మాట్లాడితే అతని మీద మా కార్యాచరణ ప్రకటిస్తామని, బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి స్టేషన్ఘనపూర్ మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజాయ్య మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

గ్రామ గ్రామాన బిజెపి గావ్ చలో బస్తీ చలో




వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 13 ఏప్రిల్ 2025 పేజీలు : 8


# చిరుమర్తిలో సన్న బియ్యం సంబరాలు

సన్న బియ్యంతో పేదల కళ్ళల్లో సంతోషం

మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

వార్త 2లో





## వేబిడ్జి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వార్త 8లో



## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నరసయ్య కి ఘన సన్మానం...

వార్త 8లో

## పాతికేళ్ల గులాబీ పండుగ

వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ
బిఆర్ఎస్ ఇన్చార్జి
భాస్కర్ రావు



వార్త 2లో

## పేదల కడుపు నింపేందుకు సన్న బియ్యం



వార్త 2లో



## నేషనల్ హైవే భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

వార్త 8లో

# చిరుమర్తి లో సన్న బియ్యం సంబరాలు

## సన్న బియ్యంతో పేదల కళ్ళల్లో సంతోషం మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్



**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయక త్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదల కడుపునింపేందుకు తీసుకొచ్చిన సన్నబియ్యం పంపిణీకార్యక్రమంలో భాగంగా శనివారం మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నేతృత్వంలో మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసిసన్నబియ్యంసంబరాలునిర్వహించి లబ్ధి దారులతో కలిసి సహపంక్తి భోజనంచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రజలతోముచ్చడించిసన్న బియ్యం పంపిణి పై ప్రజల రూపాయలనుతెలుసుకున్నారు.గతంలో దొడ్డుబి య్యం తినలేకపోయేవాళ్ళమని ప్రజాప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయడంతో కడుపు నిండాతింటునమన్నారు,దీనితో నెలకు 15 వందల నుంచి 2 వేల రూపాయలు వరకు ఆదా అవుతున్నాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో సబండ వర్గాల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సామాన్యులకు సన్న బియ్యం పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూసన్నబియ్యంసంబరాలలోభాగంగానియోజకవర్గంలోఎక్కడికి వెళ్ళిన ప్రజలు ఘన స్వాగతంపలుకుతూసన్నబియ్యంతో కడుపునిండా తృప్తిగా తింటున్నామని చెప్తుండడం సంతోషంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని గడిచిన ఏడాదిన్నర కాలంలోనే ఇచ్చిన ఎన్నో హామీలను అమలు చేసి ప్రజా పాలన అందిస్తూ ప్రజల ప్రశంశలు అందుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, ఎస్ఐ ఏస్. కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, ప్రసాద్ రాంరెడ్డి,నర్సింహా, తో పాటు స్థానిక నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపేందుకు సన్న బియ్యం

**మిర్యాలగూడ ఏప్రిల్ 12 అక్షిత ప్రతినిధి :**

నిరుపేదల కడుపు నింపేందుకు తీసుకొచ్చిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామం, లక్ష్మి పురం గ్రామంలో మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామాలలో సన్నబియ్యం లబ్ధి దారులతో కలిసి శనివారం సహపంక్తి భోజనం చేశారూ. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ సన్నబియ్యం ఎలా ఉందని అడగడంతో గతంలో దొడ్డు బియ్యం తినలేకపోయేవాళ్ళం కానీ ఇప్పుడు సన్నబియ్యంతో కడుపు నిండా తింటున్నామని, అలాగే నెలకు 15 వందల నుంచి 2 వేల రూపాయలు వరకు ప్రతి నెల ఆదా అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేసారు? ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారన్నారు. సన్నబియ్యంతో ప్రతిఒక్కరూ కడుపునిండా తృప్తిగా తింటున్నానని చెప్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం గడిచిన ఏడాదిన్నర కాలంలోనే ఎన్నో హామీలను అమలు చేసి ప్రజా పాలన అందిస్తూ ప్రజల ప్రశంశలు అందుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# పాతికేళ్ల గులాబీ పండుగ

### వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

### బిఆర్ఎస్ ఇన్చార్జి భాస్కర్ రావు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 12 అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24 ఏళ్ళు పూర్తి చేసుకోని 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్బంగా ఏప్రిల్ 27న ఎల్కతురి క్రాస్ రోడ్డు వద్ద పార్టీ అధ్యక్షుడు, మాజీ సిఎం కెసిఆర్ తలపెట్టిన ఛలో వరంగల్ సభను విజయవంతం చేసేందుకు శనివారం మిర్యాలగూడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డిలు వాల్ పోస్టర్స్ ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏప్రిల్ 27 న మిర్యాలగూడ నియోజకవర్గం అన్నీ గ్రామాల, పట్టణంలో అన్ని వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో వరంగల్ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమములో యడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి.మగ్దూం పాషా,ఎండి. ఇలియాస్ ఖాన్, ఐల వెంకన్న, తలకొల శ్రీధర్రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఆర్.బీమ్లనాయక్, యర్రమళ్ళ దినేష్, గుడిసె దుర్గాప్రసాద్, లింగంపల్లి చిరంజీవి, గుండెబోయిన చందుయాదవ్, శిరసనగండ్ల ఈశ్వరచారి, పందిరి వేణు, కె.పట్టాభిరామ్, సిహెచ్ వేణుగోపాల్రావు, మండలోజు సైదాచారి ఉన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

### పోషణ మాసంలో అవగాహన

### రేఖల మమత

**మిర్యాలగూడ ఏప్రిల్ 12 అక్షిత ప్రతినిధి :**

ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని, చిల్లాపురం సెక్టార్ శ్రీనివాస నగర్ అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ పక్షం కార్యక్రమాన్ని శనివారం షెడ్యూల్ ప్రకారం ఐసీడీఎస్ పీఓ రేఖల మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పోషన్ ట్రాకర్ లో లబ్ధిదారుల మాడ్యూల్ ను పరిచయం చేశారు. గర్భిణులు బాలింతలు స్వయంగా తమంతట తాము ఓటిపి ద్వారా అంగన్వాడీ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం గూర్చి వివరించారు. కౌమారబాలికలు, సంరక్షకులతో సమావేశం ఏర్పాటు చేసి హ్యాండ్-ఆన్ డేమోనిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు 1000 రోజుల ప్రాముఖ్యతను గూర్చి వ్యక్తిగత పరిశుభ్రతను గూర్చి పౌష్టికాహార ప్రాముఖ్యతను గూర్చి అంగన్వాడీ కేంద్రానికి వచ్చి ప్రతీ గర్భిణి, బాలింత ఆరోగ్యలక్ష్మి ఒక పూట సంపూర్ణ భోజనం అంగన్వాడీ కేంద్రంలోనే తిని వెళ్లాలని ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమంలోసెక్టార్ సూపర్వైజర్ ఆర్.వాణిఅంగన్వాడీ టీచర్లు దుర్గా భవాని, శంకరమ్మ, పద్మ, ఏఎన్ ఎం జయరాణి ఆశ కార్యకర్త కుమారి, గర్భిణులు, బాలింతలు, స్థానిక మహిళలు, కిశోర బాలికలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పొడిగించాలి

## డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను

**తిప్పర్తి, అక్షిత న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు తేదీని ఈ నెలాఖరు వరకు పొడగించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కొరకు 6 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది.ఈ పథకానికి దరఖాస్తుకు సంబంధించి కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలను తప్పనిసరి చేయడం వలన అవి లేని వారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి రోజులు గడుస్తున్నాయన్నారు.మరోవైపు సరైన సమయానికి సర్వర్ కూడా రాకపోవడం వల్ల యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ పథకానికి అన్ని పత్రాలు ఉన్న యువతీ యువకులు ఇప్పటికే లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇంకా అనేక మంది సమయానికి ధృవీకరణ పత్రాలు,సర్వర్ సరిగ్గా లేకపోవడం వలన దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని తెలిపారు.రేషన్ కార్డు లేనివారికి ఆదాయ ధృవీకరణ పత్రం తప్పనిసరి చేయడంతో అది తీసుకోవడం కూడా యువతకు ఇబ్బందిగా మారిందన్నారు.అన్నా ఉన్నా కూడా సర్వర్ రాకపోవడం ప్రధానమైన కారణం అన్నారు.ఈ స్వయం ఉపాధి పథకానికి లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారంటే ఈ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, యువతకు ఉపాధి సమస్య ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అలసత్వం వహించడం సరికాదన్నారు.కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్లు ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించి దానిని అమలు పరచడంలో విఫలమైందన్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక బడా కార్పోరేట్ శక్తులకు సహకరిస్తూ అన్ని రంగాలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు.ప్రభుత్వరంగ సంస్థల్లో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం లేదన్నారు.కేంద్ర బడ్జెట్ లో యువతకు నిధులు కేటాయించకుండా ప్రతి సంవత్సరం మొండి చేయి చూపెడుతుందన్నారు. బడ్జెట్ లో అధిక నిధులు యువజన రంగానికి యువత అభివృద్ధికి కేటాయించాలన్నారు.



రాష్ట్రంలో గత సాధారణ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బడ్జెట్లో కూడా యువతకు తీరని అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ లో యువతకు నిధుల కేటాయింపు, నిరుద్యోగ భృతి ఊసే ఎత్తకపోవడం అన్యాయం అన్నారు.తాము అధికారంలోకి వచ్చాక వెంటనే యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని ప్రకటించి నేటికీ ఆ దిశగా అడుగులు వేయడం లేదన్నారు.అరకొర ఉద్యోగాల కల్పన మినహా యువతకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.జాబ్ క్యాలెండర్ ప్రకటించాలన్నారు.ఉద్యోగుల వయో పరిమితి పెంచడం సరికాదన్నారు.వయో పరిమితి పెంచడం వలన యువతకు ఉద్యోగావకాశాలు చాలా తగ్గుతాయని తెలిపారు.ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన విధంగా ప్రతి ఒక్క నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం యువత స్వయం ఉపాధి కొరకు 6 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.ఈ పథకంలో భాగంగా నేటికి 20 లక్షల మందికి పైగా నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారన్నారని తెలిపారు.ఇంకా అనేక మంది దరఖాస్తు చేసుకోవడానికి కుల,ఆధాయ ధృవీకరణ పత్రాలను తీసుకోవడానికి ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు.అన్ని పత్రాలు ఉన్న వారికి సర్వర్ సమస్య వలన దరఖాస్తులో తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది అన్నారు.ప్రభుత్వం ఈ నెల 14 వ తేదీ వరకు దరఖాస్తు గడువు ఇచ్చింది కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా వేల మంది యువతీ యువకులు దరఖాస్తు చేసుకోలేక పోతున్నందున ప్రభుత్వం పునరాలోచించి ఈ నెల చివరి వరకు గడువు పొడగించాలని కోరారు.

# తప్పుడు ప్రచారం చేసిన న్యూస్ ఛానెల్ పై చర్యలు తీసుకోవాలి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిల పైన నిరాదరణమైన ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్న రాజ్ న్యూస్ ఛానల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాజేందర్ రెడ్డిల పైన నిరాధారణమైన తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న రాజ్ న్యూస్ ఛానల్ యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసే యూట్యూబ్ ఛానల్ సమాజానికి ప్రమాదకరమని అన్నారు. ఎమ్మెల్యే కుటుంబం పైన తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని, యూట్యూబ్ ఛానల్ యజమాన్యం ఎమ్మెల్యే కుటుంబానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, కృష్ణమాచార్యులు, భూక్య సమ్మయ్య, ఆకుల సురేందర్రావు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మాందటి సుదర్శన్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, ఎండి అఫ్రోజ్, బండి రాజేంద్రప్రసాద్, గారె బిక్షపతి, గిరగాని రాజు, మాచర్ల ప్రభాకర్ , బక్కతట్ల శేఖర్, చిర్ర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు...

**– జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పూలే జయంతి రోజున సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పూలే విగ్రహ ఏర్పాటు స్థల పరిశీలన చేసి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నందుకు బీసీ సమాజం తరపున సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జనగామ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్, నామాల శ్రీనివాస్ గౌడ్, జయ మల్లేశం, వనమైన వెంకటేష్ గౌడు, గుర్రపు బాలరాజు, నారాయణ గౌడ్ లు పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ... హైద్రాబాదులోని నెక్లెస్ రోడ్ లో సామాజిక సంఘ సంస్కర్త, బీసీల ఐకాన్ మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమన్నారు. మొదటిసారిగా రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వం అధికారికంగా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని పెట్టకుండా బీసీలను అవమానించారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు హైద్రాబాదులో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని బీసీలు ఎన్నిసార్లు కోరిన పట్టించుకోలేదన్నారు. కనీసం పూలేకు నివాళులర్పించలేదన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే పూలే విగ్రహ నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని, భవిష్యత్తులో రోడ్డు వెడల్పు గాని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సచివాలయం..అసెంబ్లీ..నెక్లెస్ రోడ్ మధ్యలో పూలే విగ్రహం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి... అధికారులను ఆదేశించడం గొప్ప నిర్ణయం అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరిన విధంగా రెండు ఎకరాల పార్కులో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు.



# శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్న హైకోర్టు జస్టిస్ సూరే పల్లి నంద

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శ్రీ మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం వచ్చిన హైకోర్టు జస్టిస్ సురేపల్లి నంద మేడం స్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు అనంతరం అర్చకులు స్వామివారి శేష వస్త్రంలో ప్రసాదం అందించారు. ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు శ్రీ రాములు, టెంపుల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఆలయ అర్చకులు ఉన్నారు.



# పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం...!

### ఏ గ్రేడ్ ధర 2320/- సాధారణ ధాన్యం ధర 2300/- రూపాయలు...!!
### పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్...!!!
### మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న...!!!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**





రైతులు వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని... దళారులను నమ్మి మోసపోవద్దని... 48 గంటల్లోనే రైతుల అకౌంట్లోకి డబ్బులు జమ అవుతాయని... రైతులు ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో మంచిగా ఆరబోసి... తేమా లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని... పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న లు అన్నారు. శనివారం మండలంలోని రామచంద్ర గూడెం, ఇటుకలపల్లి, కొన్నే... గ్రామాలలో పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తీర్చేందుకు మేమున్నామని... పిఏసిఎస్, ఐకెపి సెంటర్లో ధాన్యం విక్రయిస్తే 48 గంటల్లో మీ ఖాతాల్లో డబ్బులు జమ అయిపోతాయి అన్నారు. ఏ గ్రేడ్ రకానికి 2320/- రూపాయలు... సాధారణ ధాన్యానికి 2300/- మద్దతు ధర లభిస్తుందన్నారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామన్నారు. మా ప్రభుత్వము ప్రజా ప్రభుత్వం... నల్ల నాగుల శ్వేత....

మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత మాట్లాడుతూ... రైతులకు రెండు లక్షల రుణమాఫీ... రైతు భరోసా... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం... ప్రజలకు ఉచిత బస్సు ప్రయాణం... 200 యూనిట్ల లోపు ప్రతి ఇంటికి ఉచిత కరెంటు అందిస్తున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కటే అన్నారు. ఈకార్యక్రమంలో కో-ఆపరేటివ్ జిల్లా అధికారి రాజేందర్ రెడ్డి, సహకార సంఘం జూనియర్ అసిస్టెంట్ సంతోష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధా, పిఏసిఎస్ డైరెక్టర్లు తాడిచెట్టు యాదమ్మ, బేజాడి సిద్దులు, పిఏసిఎస్ సీఈవో కాశ బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్నింటి కావ్య శ్రీ రెడ్డి, సిద్దులగుట్ట దేవస్థాన చైర్మన్ ఆముదల మల్లారెడ్డి, దేవస్థాన డైరెక్టర్ నేరెళ్ల రాజయ్య గౌడ్, నర్మెట చంద్రమౌళి, నర్మెట అంజి గౌడ్, నరేందర్ రెడ్డి, నరసింహులు, ఇంద్రారెడ్డి, గుత్తి సిద్దిరాములు, పిట్టల ఇస్తారి, తాటికొండ నరసింహ చారి, వంచ వెంకట్ రెడ్డి, రైతులు డి. ఉపేందర్ రెడ్డి, జే. రాజు, ఆకుల నాగయ్య, ఎం. కిష్టయ్య, సిహెచ్. మహేందర్ రెడ్డి, రావుల విజయలక్ష్మి, హమ్మలి సంఘ పెద్ద మనుషులు, ఆయా గ్రామ సంఘాల మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలుగా జీతాలు లేక ఫీల్డ్ అసిస్టెంట్ ల అవస్థలు

### కుటుంబాలు గడవడం లేదని ఆందోళన
### ప్రభుత్వం జీతాలు విడుదల చేసి ఆదుకోవాలి
### అక్కెనపల్లి నరేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండలం జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని రామన్నపేట మండలం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అధికారుల ఆదేశాను ప్రకారం ప్రభుత్వం ఏ టార్గెట్ ఇచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లుగా తాము సమర్థవంతంగా పనిచేస్తున్నామని కానీ మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు ఇయ్యకపోవడంతో కుటుంబం గడవడం కష్టంగా ఉందని ఈఎంఐలు చెల్లించలేక పెనాల్టీలు పడుతున్నాయని, పెట్రోల్ కు డబ్బులు లేక ఫీల్డ్ విజిట్ కి కాలినడకన వెళ్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం జీతాలు విడుదల చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అనే నినాదంతో 350 కిలోమీటర్లు 60 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేష్ అన్నారు. శనివారం రామన్నపేట పట్టణ కేంద్రంలో సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామాలలో అనేకమంది నిరుద్యోగులు యువత ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక కుటుంబాలు గడవక వారి జీవితాలను దినదిన గండం గా గడుపుతూ ఇలాంటి డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న యువత పరిస్థితి మాత్రం రాష్ట్రంలో జిల్లాలో రోజురోజుకు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పెరిగిపోతుంది తప్ప చేపట్టడం లేదని వారు అన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి.

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ పొందాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని జేతురాం తండా, రాయపర్తి, మహబూబ్నగర్, బంధనపల్లి, కొత్తూరు, రాగన్న గూడెం, పెరికేడు, గట్టికల్, కొండాపురం, ఉకల్, బాలు నాయక్ తండ, సన్నూరు, వెంకటేశ్వర పల్లి, పోతిరెడ్డిపల్లి, జగన్నాథపల్లి గ్రామాలలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర తోపాటు బోనస్ పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఎలాంటి అవకతవకలకు పాల్పడ్డ ఉపేక్షించేది లేదని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఏపిఎం కిరణ్ కుమార్,మార్కెట్ డైరెక్టర్లు కాజామియా, పుల్లూరి దామోదర్, పెండ్లి మహేందర్ రెడ్డి,కృష్ణమాచార్యులు, ఉల్లెంగుల యాదగిరి,రెంటాల గోవర్దన్ రెడ్డి,ఎండీ అఫ్రోజ్,ఎండీ ఉస్మాన్, కేసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఎండి నయీమ్, పాల్వంచ కోటేశ్వర్, కందికట్ల రాజయ్య, ఎండి మహిమూద్, ఎస్కే రఫీక్, రామా నాయక్, కందికట్ల యాకయ్య, పెండ్లి మొగిలి, బాసటి కిషన్ రావు, ఉగ మునిత, బండి రాజేంద్రప్రసాద్ తీగల సాయిలు వనజారాణి, పెండ్లి మొగిలి, గూడ రాజు, ఎర్ర యాకయ్య, పోతిరెడ్డిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, జగన్నాధపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు హరిలాల్, ఒకల్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు బూడిద రవి, గట్టికల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు సంతోష్ గౌడ్, ఐకెపి నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి మండలం బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా వల్లపు మాధవరావు నియామకం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కార్యాలయం లో శేరిలింగంపల్లి నియోజక వర్గం కి చెందిన వల్లపు మాధవరావు కు శేరిలింగంపల్లి మండల బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం ను అందజేశారు. ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా మాట్లాడతూ సుదీర్ఘ కాలం నుండి పోరాటాలు చేసి విద్యా, వైద్యం, ఉపాధి రంగాలలో అవకాశాల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసి మన హక్కులను సాధించుకున్న మనం ఇప్పుడు అదే స్ఫూర్తి తో రాజకీయంగా చట్ట సభలో మన జనాభాదామాషా ప్రకారము అవకాశాల కోసం సంఘటిత మై కలసికట్టుగా పనిచేయాలని తెలిపారు. యువకుడు మాధవరావు శేరిలింగంపల్లి మండలం లో బిసి లను సమన్వయపరచి అవగాహన కల్పించి బిసి ల మధ్య ఐక్యత కోసం పనిచేయాలని తెలిపారు. అనంతరం మాధవ రావు మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన జాతీయ బి.సి సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒంగూరు. శ్రీనివాస్ యాదవ్, భేరి రాంచందర్ యాదవ్, ఆర్.కె సాయన్న, బొమ్మ కంటి సందీప్ కుమార్, యం.డి గౌస్ ఖాన్, ఎస్ ప్రసాద్, టి శ్రీనివాస్, టి. ఏడుకొండలు, జే. రవి, జల్లే విజయ్ కుమార్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దామెరలో 13న శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు





**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండల పరిధిలోని దామెర గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి రథోత్సవ ఉత్సవాలు 13న అత్యంత వైభవంగా నిర్వహించబడునని దేవాలయ పూజారి గురు స్వామి తల్లోజు నరసింహ చారి దామెర గ్రామ మాజీ సర్పంచ్ దామెర యాదగిరి గ్రామ పాలకవర్గం మాజీ సభ్యులు గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. 12న శనివారం నాడు పూజ పుణ్యహావాచకం అఖండ దీపారాధన ఉత్సవ విగ్రహాలకు అభిషేకం సుప్రభాతము సామూహిక రుద్రహోమం పూర్ణాహుతి స్వామివారి అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు స్వామివారికి అభిషేకం పూజలు అర్చనలు తీర్థ ప్రసాద వితరణ అనంతరం పలువురికి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఈ ఉత్సవానికి సహకరిస్తున్న వారిని శాలువతో సన్మానించారు. అదేవిధంగా తెల్లవారితే ఆదివారం13న ఉదయం 8 గంటలకు స్వామివారి రథోత్సవ ఊరేగింపు పురవీధుల గుండా అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని భక్తులను కోరారు.

# ఖమ్మం లో రోటరీ డైగ్నోస్టిక్స్ డాక్టర్స్ కన్సల్టెన్సీ సర్వీస్ ప్రారంభం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగర పరిసర ప్రాంతాల ప్రజానీకమునకు ముఖ్యముగా పేద ప్రజలు విశ్రాంత ఉద్యోగులకు అతి తక్కువ వ్యయముతో వైద్య సేవలు అందించే సదుద్దేశ్యముతో ఖమ్మం రోటరీ ట్రస్ట్ రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి సంయుక్త నిర్వాహణలో శనివారము ఉదయము 10-30 ని.లకు ఖమ్మం నగరములోని ఎన్ఎస్పి రోడ్డు లో గల రోటరీ కమ్యూనిటి సెంటర్ ఖమ్మం యందు "రోటరీ డైగ్నోస్టిక్స్ డాక్టర్స్ కన్సల్టెన్సీ సర్వీస్ ప్రారంభించబడినది. అట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథి గా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్-3150 కాట్రగడ్డ శరత్ చౌదరి రోటరీ జిల్లా కాబోయే గవర్నర్లు డా.రాంప్రసాద్ హరి హర ప్రసాద్ రోటరీ డైగ్నోస్టిక్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ డా.చిత్ర ఐరావతం హాజరై పేద ప్రజలకు రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం అందించే సేవలను కొనియాడినారు. ఖమ్మం పరిసర ప్రాంత సమస్త ప్రజానీకము ముఖ్యముగా పేద ప్రజలు విశ్రాంత ఉద్యోగులు అట్టి సేవలను సద్వినియోగము చేసుకొని వైద్య పరముగా తమ యొక్క ఆర్థిక భారమును తగ్గించుకొనవలసినదిగా రోటరీ ట్రస్ట్ చైర్మెన్ రోటరీ జిల్లా మాజీ గవర్నర్ మల్లాది వాసుదేవ్ కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు కోఆర్డినేటర్ పసుమర్తి రంగారావు ఖమ్మం రోటరీ క్లబ్ అధ్యక్షులు నల్లమోతు రవీంద్రనాథ్ కార్యదర్శి హరి శ్రీనివాస్ అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషణ్ రావు తదితరులు తెలియచేసినారు. ఈ కార్యక్రమములో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు కాళ్ళ పాపారావు మేకల బిక్షమయ్య బి కోటేశ్వరరావు అయితం రవీంద్ర డా. బత్తిన నాగేశ్వరరావు వల్లభనేని రామరావు పి నాగేశ్వరరావు డా. సాయి భార్గవ్ మరియు ఇన్నర్ వీల్ క్లబ్ అఫ్ ఖమ్మం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హరితహరం బ్రాండ్ అంబాసిడర్ వనజీవి రామయ్య కన్నుమూత

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కోటి మొక్కలు నాటి ప్రకృతి ప్రేమికుడిగా పేరుగాంచిన పద్మ శ్రీ వనజీవి రామయ్య ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందారు.ఆయన స్వస్థలం ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం.ఆయన సేవలకు కేంద్ర ప్రభుత్వం 2017లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.వనజీవి రామయ్య అసలు పేరు దరిపల్లి రామయ్య. వృక్షో రక్షతి రక్షితః అంటూ మొక్కల పెంపకాన్ని ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం హరితహారంలో ఆయనను బ్రాండ్ అంబాసిడర్ గా నియమించింది. ఇంటికి ఎవరు వచ్చినా ఒక మొక్కను గిఫ్ట్ గా ఇచ్చేవారు. ఆయన కృషిని గౌరవిస్తూ ప్రభుత్వం 6 వ తరగతి పాఠ్యాంశాల్లో రామయ్య జీవితాన్ని చేర్చింది. వనజీవి రామయ్య నిత్యం చెట్ల గింజల సేకరించి నాటి మొక్కలుగా వృక్షాలుగా ఎదిగేందుకు చివరి శ్వాస వరకు కృషి చేశారు. ఆయన మృతితో ఖమ్మం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ప్రకృతి ప్రేమికుడుని కోల్పోయిందని పలువురు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు ఆయన పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు.









# రైతుల విషయంలో రాజకీయం వద్దు..

## ప్రతి రైతుకు న్యాయం జరగాలి.

నంగునూరు, అక్షిత ప్రతినిధి:



నంగునూరు మండలంలోని ముంద్రాయి, వెంకటాపూర్,నర్మేట మైసంపల్లి,పాలమాకుల గ్రామాల్లో మూడు రోజుల క్రితం వడగళ్ల వర్షం బీభత్సంతో పంట నష్టపోయిన పొలాలను మెదక్ బిజెపి ఎంపీ మాధవనేని రఘునందన్ రావు వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో వరి, బుడుమ కిరా, మామిడి పలు పంటల నష్టపోయిన పొలాలను పరిశీలించి రైతులకు అండగా ఉంటానని అన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎద్దే ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని, సిద్దిపేట జిల్లాలో వడగల్లు పడటం చాలా బాధాకరంఅన్నారు. అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఒత్తిడిలకు లోను కాకుండా నష్టపోయిన ప్రతి రైతుకు గుర్తించాలన్నారు. ఇన్ని రోజుల నుంచి నంగునూరు మండలంలో గత ప్రభుత్వంలోఎంతో మంది ఎంపీలు అయినా కనీసం రైతులను కలిసిన పాపన పోలేదు అని ప్రజలు చెబుతుంటే నాకు చాలా బాధనిపించింది అని చెప్పారు. ఇప్పటికైనా ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు 2 లక్షల రుణమాఫీ, ప్రతి ఎకరానికి 15000 రైతు భరోసా ఇస్తామని రైతులను మోసం చేశారని ఇప్పటికైనా వడగండ్ల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను 30 రోజుల్లో నష్టపరిహారం, పెట్టుబడి సాయం, అందించి రైతులను ఆదుకోవాలని పంట నష్టంలో ఉన్న రైతు ను ఆదుకోవాల్సింది పోయి మంత్రులు రైతు తాలు పండిస్తున్నాడు, రైతులు పంట మార్పిడి చేసుకోవాలి అనే సొల్లు కబుర్లు చెప్పడం మానుకోవలన్నారు. రైతు కష్టాలలో ఉన్నాడు అతనికి భరోసా ఇవ్వాలి కౌలు రైతులను , పట్టా వున్నా రైతులను గుర్తించి జాగ్రత్తగా పంట నష్టపోయిన రైతుల జాబితా రెడీ చేయాలని వ్యవసాయ అధికారులను కఠినంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, మండల బిజెపి అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, బిజెపి నాయకులు కలకుంట్ల స్వామి, రజనీకార్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి గీత, హార్టికల్చర్ అధికారులు ,పలు గ్రామాల ,ఏఈవోలు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాబు..జై భీమ్...జై సంవిధాన్... పాదయాత్రలు విజయవంతం చేయాలి....

### నియోజకవర్గ ఇన్చార్జి లాకావత్ ధన్వంతి...!

### జనగామ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...!!

### కడియం కావ్య వరంగల్ పార్లమెంటు సభ్యులు...!!!



జనగామ/ స్టేషన్ గణపురం, అక్షిత ప్రతినిధి:

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తలతో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర విజయవంతం చేయాలని కోరుతూ... స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న... జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి... వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య... నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి లకావత్ ధన్వంతి%ౌడీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూఏఐసీసీ పిలుపు మేరకు మన రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో... ఈ కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలోని మండలలో గ్రామాలలో నిర్వహించాలని నిర్ణయించారు.జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమం పట్ల సమీక్షలు, ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని,ప్రతి మండలానికి పక్కా మండలానికి చెందిన ప్రతినిధిని కో ఆర్డినేటర్లను నియమించుకోవాలని సూచించారు.బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విధానంపై చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ గారిపై చేసిన వాక్యలకు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ గ్రామాన ఈ నినాదం తీసుకువెళ్లానని తెలిపారు .సబ్బండ వర్గాల సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా బీజేపీ కుట్ర పన్నిందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# శేరిలింగంపల్లి మండలం బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా వల్లపు మాధవరావు నియామకం..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శనివారం రోజు జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కార్యాలయం లో శేరిలింగంపల్లి నియోజక వర్గం కి చెందిన వల్లపు మాధవరావు కు శేరిలింగంపల్లి మండల బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం ను అందజేశారు. ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా మాట్లాడతూ సుదీర్ఘ కాలం నుండి పోరాటాలు చేసి విద్యా, వైద్యం, ఉపాధి రంగాలలో అవకాశాల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసి మన హక్కులను సాధించుకున్న మనం ఇప్పుడు అదే స్ఫూర్తి తో రాజకీయంగా చట్ట సభలో మన దామాషా ప్రకారము అవకాశాల కోసం సంఘటిత మై కలసికట్టుగా పనిచేయాలని తెలిపారు. యువకుడు మాధవరావు శేరిలింగంపల్లి మండలం లో బిసి లను సమన్వయపరచి అవగాహన కల్పించి బిసి ల మధ్య ఐక్యత కోసం పనిచేయాలని తెలిపారు. అనంతరం మాధవ రావు మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన జాతీయ బి.సి సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒంగూరు. శ్రీనివాస్ యాదవ్, భేరి రాంచందర్ యాదవ్, ఆర్.కె సాయన్న, బొమ్మ కంటి సందీప్ కుమార్, యం.డి గౌస్ ఖాన్, ఎస్ ప్రసాద్, టి శ్రీనివాస్, టి. ఏడుకొండలు, జే. రవి, జల్లే విజయ్ కుమార్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

చేర్యాల, అక్షిత ప్రతినిధి: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని, శనివారం చేర్యాల మండలంలోని పలు గ్రామాలలోని హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలతో అత్యంత వైభవంగా నిర్వహించగా, చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి, అది ఆంజనేయ, అభయాంజనేయ దేవాలయాల వద్ద ఆలయ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ఫల పంచామృతాలు, 14రకాల ద్రవ్యాలతో స్వామివారికి విశేష అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు చేపట్టి స్వామి వారికి పల్లకిసేవ నిర్వహించారు. హనుమాన్ దీక్షా పరులు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ శ్రీ రామ భక్తుడైన ఆంజనేయుడు ధైర్యం, భక్తి, విశ్వాసం, సేవా తత్వానికి ప్రతిరూపమని ప్రజలందరిపై ఆంజనేయుడి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.ఆనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.



# విశ్వకర్మ యోజన ద్వారా చేతివృత్తులకు అండగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుంది

## -బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

విశ్వకర్మ యోజన ద్వారా చేతివృత్తులకు అండగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని వికసిత్ భారత లక్ష్యంగా అభివృద్ధి సంక్షేమము ధ్యేయంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళుతున్నదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. బిజెపి జాతీయ పార్టీ పిలుపుమేరకు గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామం లో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అంత్యోదయ నినాదంతో సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధికి వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ దేశాన్ని పాలనాపరంగా ప్రగతి పథంలో నరేంద్ర మోడీ ముందుకు తీసుకు వెళుతున్నారని ఆయన అన్నారు 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నిర్లక్ష్యానికి గురైన అట్టడుగు వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు రూపకల్పన చేసింది నరేంద్ర మోడీ ప్రభుత్వమని పేర్కొన్న శ్రీధర్ రెడ్డి విశ్వకర్మ యోజన ద్వారా చేతివృత్తులకు అండగా నిలవడమే కాకుండా దేశవ్యాప్తంగా చిన్న సన్నకారు రైతులకు కిసాన్ సమ్మన్ నిధి పేరుతో ఆర్థిక సహకారం అందిస్తున్న రైతు పక్షపాత ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని వ్యాఖ్యానించారు పేద మధ్యతరగతి ప్రజల కోసం రెండు లక్షల రూపాయల జీవిత బీమా ప్రమాద బీమాను అతి తక్కువ ప్రీమియంతో అందించిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వాన్నిదని ఆడపిల్లల సంరక్షణ కోసం భేటీ బచావో బేటి పడావో అనే పథకాన్ని సుకన్య సమృద్ధి యోజన అమలు చేయడంతో పాటు రేషన్ బియ్యాన్ని ఉచితంగా అందజేస్తున్న ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వాన్నిదన్నారు. మరొకవైపు ఆర్టికల్ 370 తొలగింపు అయోధ్యలో రామ మందిర నిర్మాణం త్రిబుల్ తలాక్ రద్దు వంటి అనేక ఆకాంక్షలను సాకారం చేసింది నరేంద్ర మోడీ ప్రభుత్వమని అన్నారు. ఈ సందర్భంగా కొత్త కొత్తూరు గ్రామంలో విశ్వకర్మ యోజన ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను శాలువాలతో సన్మానించిన శ్రీధర్ రెడ్డి బిజెపి నాయకులతో సమావేశమై నరేంద్ర మోడీ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రగతిశీల నిర్ణయాలను ప్రజలలోకి తీసుకువెళ్లవలసిన బాధ్యత కార్యకర్తలది అని అన్నారు అనంతరం కొత్త కొత్తూరు గ్రామంలో బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో బిజెపి నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డీ ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ జిల్లా ఉప అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి పివి చంద్రశేఖర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నే కృష్ణరావు నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మైనార్టీ మోర్చా స్టేట్ ఈసీ మెంబర్ షరీపుద్దీన్ మైనార్టీమోర్చా మండల అధ్యక్షుడు మొహీనుద్దిన్ తోగటి నాగచారి ఎలిగేటి గిరి పురాణం దివాకర్ గెల్లా సాయి కొండా హర్ష కందరబోయిన గోపి కంటూ లక్షినారాయణ కట్ట అప్పారావు ఎలిగేటి వెంకటేష్ బొల్లా వెంకటేశ్వర్లు కాలింగి వెంకటేశ్వర్లు బొల్లా రవి పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

దార్శనికుడు పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితమిచ్చిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వనజీవి రామయ్య గారు వృక్షో రక్షతి రక్షితః అనే నినాదంతో కోట్లాది మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో వెలకట్టలేని సేవలు అందించారన్నారు. ఆయన హరితయాత్ర దశాబ్దాల కాలంగా కొనసాగిందన్నారు. ఆయన మృతితో పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు అని నామ పేర్కొన్నారు. వనజీవి రామయ్య సేవలు చరిత్ర లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా చేసిన పలు సేవ కార్యక్రమాల్లో వారు పాలు పంచుకున్నారని నాడు వారు చేసి సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. వనజీవి రామయ్య గారు తన జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేసి యావత్తు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఏప్రిల్ 21 తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ప్లీనరీ ని విజయవంతం చేయాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఏప్రిల్ 21 రోజున సికింద్రాబాద్ లో సీతాఫల్మండి నుండి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్త తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 న మధ్యాహ్నం 1.30 గంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అమరవీరుల స్థూపం వద్దకు ఈ చైతన్య యాత్ర విచేయుచున్నది. ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లో భాగంగా 250 గజాల స్థలాన్ని 25 వేల పెన్షన్ సౌకర్యాన్ని ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కె.వి కృష్ణారావు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య లు తెలుపుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ మలిదశ ఉద్యమకారులు అందరు శ్రేయోభిలాషులు అందరు పాల్గొని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# రోలర్ స్కేటింగ్ లో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని ప్రతిభ

## -వీక్ష ను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రోలర్ స్కేటింగ్ క్రీడలో స్థానిక స్మార్ట్ కిడ్జ విద్యార్థిని పసుపులేటి వీక్ష ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ బ్రాంజ్ మెడల్ ను సాధించింది. ఇటీవల హైదరాబాదులో ఎల్ఆర్ఐఎస్ఎ సిఎస్ సి సంస్థ నిర్వహించిన రోలర్ స్కేటింగ్ పోటీలో వీక్ష రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ ను సొంతం చేసుకుంది. అలాగే ఎస్ ఎస్ రోలర్ స్కేటింగ్ అకాడమీ నిర్వహించిన పోటీల్లోనూ వీక్ష బ్రాంజ్ మెడల్ ను సాధించింది. రోలర్ స్కేటింగ్లో వరుసగా మెడల్స్ సాధిస్తున్న పసుపులేటి వీక్షను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు శనివారం అభినందించారు. పసుపులేటి వీక్షకు మెడల్స్ మెరిట్ సర్టిఫికెట్లు అందించి అభినందనలు తెలిపారు.




# తప్పిపోయిన రామచంద్రం కోసం గాలింపు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని కొత్త దొమ్మాట గ్రామానికి చెందిన బండకింది రామచంద్రం ( వయసు 45) ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మానసిక వికలాంగుడైన రామచంద్రం ఈనెల 7వ తేదీ సోమవారం రోజున గ్రామం నుండి తప్పిపోయినాడు, ఇతని కోసం భార్య, పిల్లలు మరియు గ్రామస్తులు వెతుకుతు, చేర్యాల పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసినారు. తప్పిపోయిన వ్యక్తి ఎవరికైనా ఆచూకీ తెలిసినచో ఈ ఫోన్ నెంబర్ల ద్వారా 9704869515, 9866193044 తెలుపగలరని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.



# వేబ్రిడ్జి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## సీనియర్ అడ్వకేట్ జినుకల ప్రభాకర్

రామన్నపేట అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండల పరిధిలోని ముని పంపుల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ వేబ్రిడ్జి ని శనివారం సీనియర్ అడ్వకేట్ జినుకల ప్రభాకర్, మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో వే బ్రిడ్జిని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, మునిపంపుల మాజీ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య, దుబ్బాక మాజీ సర్పంచ్ గుండాల నరసింహ, నాయకులు రచ్చ రమేష్, క్రిష్టా రెడ్డి, ధనంజయ్, శోభన్, పద్మారెడ్డి, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నరసయ్య కి ఘన సన్మానం...

కోదాడ అక్షిత ప్రతినిధి



కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఉయ్యాల నరసయ్యను శనివారం కోదాడ పట్టణంలోని వేద శ్రీ ఫర్నిచర్ షోరూం వద్ద సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజన్ గౌడ్ మాట్లాడుతూ... వామపక్ష భావజాలం ఉన్న వ్యక్తి అంచలంచెలుగా ఎదుగుతూ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గా ఎన్నిక కావడం నిజంగా అభినందనీయ మన్నారు. ఉయ్యాల నరస య్య సారధ్యంలో కక్ష దారుల కు త్వరితగతిన న్యాయం జరిగేలా కేసులను వాదించాలని కోరారు. అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కే మురళి గౌడ్ ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వేదశ్రీ వెంకట్ అంజి బెల్లంకొండ గోవర్ధన్ వెంకటేష్ గౌడ్ పంది తిరపయ్య తంగేళ్లపల్లి లక్ష్మణ్ సత్యరాజ్ గుండు మధు మరికంటి లక్ష్మణ్ బండి శ్రీనివాస్ గౌడ్ కే బద్రి గౌడ్ సంపేట నరేష్ వేముల వీరబాబు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# నేషనల్ హైవే భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

## :జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్,అక్షిత బ్యూరో:

: జిల్లాలో జాతీయ రహదారి 163జి భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని సంగ%శీ%, పర్వతగిరి, గీసుగొండ, నెక్కొండ మండలాల్లోని గ్రామాల్లో 38.20 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై ఆదనపు సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం హెచ్ ఏ ఐ. దివ్య, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణిలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యవేక్షకులు శ్రీకాంత్ జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన బిజెపి గావ్ చలో బస్తీ చలో

చేర్యాల, అక్షిత ప్రతినిధి:



బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జనగామ బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆదేశాల మేరకు గావ్ చలో బస్తి చలో కార్యక్రమంలో భాగంగా శనివారం చేర్యాల మండలంలోని చుంచనకోట,ముస్త్యాల,కొత్త దొమ్మాట, పాత దొమ్మట, చిట్యాల, రాంపూర్ గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం నిధులతో మరియు కేంద్ర ప్రభుత్వం యొక్క ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి అంగన్వాడి కేంద్రాలు మరియు పిల్లల యొక్క పౌష్టికాహారం గురించి మరియు కేంద్ర ప్రభుత్వం నిధులతో ఏర్పాటు చేసినటువంటి మౌలిక వసతులైన సిసి రోడ్లు స్మశాన వాటికలు డంపింగ్ కేంద్రాలు మరియు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ నిధుల తోటి ప్రతి వ్యక్తికి ఐదు కిలోల బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ పాల్గొని గ్రామంలో కేంద్ర ప్రభుత్వం యొక్క నిధులతోటి జరుగుతున్నటువంటి పథకాల గురించి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముచ్చెంతుల సిద్ధారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కురారం బాల్ నరసయ్య నాయకులు మడికొండ శ్రీనివాస్, భాను చందర్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పున్నబోయిన అనిల్, బీజేవైఎం మండల అధ్యక్షులు మాచర్ల ప్రవీణ్ గౌడ్, నాయకులు కాల్వ మహేష్, గోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వినయ్, లక్ష్మారెడ్డి,గుంటి రాములు , జంగని రాజు, దబ్బటి హరికుమార్, శ్రీనివాస్, కనకయ్య, చెవిటి సిద్దులు, పండుగ అశోక్ , మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాములపహాడ్ ఐకెపి కేంద్రంలో ప్రమాదం





## ముగ్గురు హమాలీలకు తీవ్ర గాయాలు

అక్షిత న్యూస్ మాద్గులపల్లి:

రబీ సీజన్ లో రైతులు పండించిన వర ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధరను అందించేందుకు ప్రభుత్వం ఐకెపిఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యం బస్తాలను లారీలో లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు బస్తాలు కూలి ముగ్గురు హామాలీలకు తీవ్ర గాయాలైన ఘటన మాడ్గులపల్లి మండలం పాములపహాడ్ గ్రామంలో శనివారంచోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలప్రకారంసంఘటన వివరాలు మాడ్గులపల్లి మండలంలోని పాములపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన రైతుల ధాన్యం బస్తాలను లారీలో లోడ్ చేస్తుండగాప్రమాదవ శాత్తు బస్తాలుకూలాడంతో పాములపహాడ్ గ్రామానికి చెందిన హమాలీలు ఏర్పుల లింగయ్య, గండమల్ల కృష్ణయ్య, బొల్లెద్దు వెంకన్న ముగ్గిరి హమాలీలకు తీవ్ర గాయాలపాలయ్యారు. ముగ్గురిలో గండమళ్ల కృష్ణయ్య లారీ పై కింద పడిపోవడంతో క్రింద లారీ వద్దకు ధాన్యం బస్తాలను మోసుకొస్తున్న లింగయ్య, వెంకన్నలపై ఒక్కసారిగా బస్తాలు మీద పడడంతో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన హమాలీలు వెంటనే గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించిప్రథమచికిత్సఅందించారు. అనంతరం మెరుగైన చికిత్సకోసం 108 అంబులెన్స్ సహాయంతో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి కితరలించారు.వీరిలో ఒక్కరికి పక్కఎముకలు ఇరుగాయి. క్షతగాత్రులను ఏపిఎం భాషపాక చంద్రశేఖర్ చరవాణిలో పరామర్శి oచి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.



